ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 24, మే 2024 16 పేజీలు





# ప్రజల గొంతుకగా..

# నిలుస్తాం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** ఖమ్మం,నల్గొండ,వరంగల్ బీజేపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఖమ్మంలో వివిధ కార్యక్రమాల్లో గురువారం పాల్గొన్నారు. మొదట శ్రీశ్రీ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తదనంతరం విద్యావేత్తల సదస్సులో ప్రసంగించారు.



16వ పేజీలో...

బీజేపిని గెలిపించండి
కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి



# విద్యార్థినికి.. వీడ్కోలు!

భద్రాచలంలో నర్సింగ్ విద్యార్థిని మృతి
కారుణ్య మృతిపై పలు అనుమానాలు
విద్యార్థిని తలకు బలమైన గాయాలు
ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
విద్యార్థిని మృతిపై ఆందోళనలు
విచారణలోకి దిగిన పోలీసులు
వీడని విద్యార్థిని మృతి మిస్టరీ
కళాశాలలో ఘటన గోప్యంపై విమర్శలు

భద్రాచలం, ప్రభాతవార్త : చదువులమ్మ కారుణ్య నిండు జీవితానికి ఫుల్‌స్టాప్ పడింది ...! పాపం ఆ విద్యార్థినికి కళాశాల నుంచి శాశ్వత వీడ్కోలే లభించింది ...! నర్సింగ్ కోర్సు చదివి రోగులకు సేవలందించాలనుకున్న ఆ బిడ్డ కోరిక నెరవేరకుండానే కానరాని లోకాలకు చేరింది ...! విద్యార్థిని మృతిపై అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి ...! తలకు బలమైన గాయాలే తగిలాయి ...! విద్యార్థిని ఎలా మృతిచెందింది అన్నది మిస్టరీగానే మిగిలింది ...! కళాశాల యాజమాన్యం ఘటన గోప్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ...! విద్యార్థిని మృతిపై బంధువులు, పలు సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు ...! మృతికి గల కారణాలను అన్వేషించి కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ వ్యక్తం అయింది ...! ఇదిలా ఉండగా విద్యార్థిని మృతి ఘటనపై పోలీసులు రంగంలోకి దిగి విచారణ నిర్వహిస్తున్నారు ...! గురువారం రాత్రి వరకు కూడా విద్యార్థిని మృతిపై మిస్టరీ వీడలేదు...! ఇందుకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న వివరాలు ఇలా ఉన్నాయి..





2 లో..

# రెవెన్యూలో అవినీతి తిమింగలం



2వ పేజీలో...

ఏసీబీకి పట్టుబడ్డ డిప్యూటీ తహసీల్దార్ భరణిబాబు
ఆ శాఖలో కుదుపు
పట్టా పాస్ బుక్ కోసం లంచం
ఏసీబీని ఆశ్రయించిన రైతు
రూ.20వేలు తీసుకుంటూ దొరికిపోయిన వైనం
వరుసగా రెండవ సారి

చర్ల, ప్రభాతవార్త : రెవెన్యూ శాఖలో అవినీతి తిమింగలాలు ఎక్కువైపోయారు. ధరణి పోర్టల్‌ను అదునుగా చేసుకుని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భూ లావాదేవీలు జరిగాయి. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న 1/70 యాక్ట్ అమలులో ఉన్న పాస్‌బుక్‌ల మార్పిడి యద్ధేశ్చగా సాగుతుంది. తాజాగా గురువారం చర్ల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేస్తున్న బీరవెల్లి భరణిబాబు ఏసీబీకు చిక్కాడు. చర్ల మండలంలోని కొత్తపల్లి పంచాయతీకు చెందిన కర్ల రాంబాబు దండపేట (జడ్) 3 ఎకరాల రెండు కుంటల భూమిని ఓ గిరిజనేతరుడి దగ్గర కొనుగోలు చేశాడు. అట్టి భూమికి పట్టా చేయమని రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగాడు. పట్టాదారు

# దద్దరిల్లుతున్న దండకారణ్యం

-అబూజ్‌మడ్‌లో ఎదురుకాల్పులు
-ఏడుగురు మావోయిస్టులు మృతి

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దండకారణ్యం వరుస ఎన్‌కౌంటర్‌లతో దద్దరిల్లుతోంది. నక్సల్స్‌తో శాంతి చర్చలకు తాము సిద్ధమే అని ఛత్తీస్‌గఢ్ హోం శాఖ మంత్రి విజయ్‌శర్మ ప్రకటించిన కొద్ది గంటల్లోనే కాల్పులు చోటు చేసుకోవడం గమనార్హం. మావోయిస్టుల కంచుకోట అయిన అబూజ్‌మడ్‌లో మావోయిస్టులు పెద్ద ఎత్తున సమావేశం అయ్యారని తెలుసుకున్న పోలీసు అధికారులు ఉమ్మడి ఆపరేషన్ చేపట్టింది. నారాయణపూర్, బీజాపూర్, దంతెవాడ జిల్లాలోని సరిహద్దులో అబుజ్‌మద్ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న దాంతో సుమారు 1000 మంది వరకు డీఆర్‌జీ, కోబ్రా, ఎస్‌టీఎఫ్ భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి.



9వ పేజీలో...

# విద్యార్థినికి వీడ్కోలు ...!

(మొదటి పేజీ తరువాయి..)

### -భద్రాచలంలో నర్సింగ్ విద్యార్థిని మృతి

భద్రాచలం పట్టణంలోని మారుతీ నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న పగిడిపల్లి కారుణ్య గురువారం అనుమానస్పదంగా మృతిచెందింది. కొణిజర్ల మండలం సిద్దిక్‌నగర్ గ్రామానికి చెందిన కారుణ్య గురువారం ఉదయం తీవ్రగాయాల పాలు అవ్వడంతో ఆమెను కళాశాల నిర్వాహకులు భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వేకువజామున 4.15 నిమిషాలకు ఈ విద్యార్థినిని ఆసుపత్రికి చేర్చగా .. అప్పటికే తీవ్ర అపస్మారక స్థితికి చేరుకున్నట్లు భద్రాచలం ప్రభుత్వ వైద్యులు వెల్లడించారు. తలకు బలమైన గాయాలు అయినట్లు సిటీ స్కాన్‌లో వెల్లడైనట్లు తెలిసింది. ముక్కులో నుంచి, నోట్లో నుంచి రక్తస్రావం జరిగినట్లు, దీనిపై తక్షణమే సదరు వైద్యులు చికిత్స నిర్వహించినప్పటికి కారుణ్య చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందింది. ఈ విద్యార్థిని తీవ్ర గాయాల పాలు అయిన ఘటనపై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కళాశాల నిర్వాహకులు మాత్రం విద్యార్థినికి ఫిట్స్ వచ్చిందని, బాత్రూంకు వెళ్ళి పడిపోయిందని ఇలా రకరకాల కారణాలు వెల్లడించడం గమనార్హం. అయితే కింది ఫ్లోర్ నుంచి పై ఫ్లోర్‌లోకి వెళ్లి అక్కడి నుంచి కింద పడినట్లు మరికొంతమంది పేర్కొన్నట్లు తెలిసింది. అయితే విద్యార్థినికి బలమైన గాయాలు ఎందుకు అయ్యాయి అన్నది మిస్టరీగా మిగిలింది. ఈ విద్యార్థినిని ఎవరైనా కొట్టారా ..? లేదంటే తోసేసారా ..? హత్యాప్రయత్నం చేశారా ..? లేదా ర్యాగింగ్ లాంటి అంశం ఏదైనా చోటుచేసుకుందా ..? లేదా ప్రమాదవశాత్తు జరిగిందా ...? మరేదైనా కారణం ఉందా ...? అన్నది విచారణలో తేలాల్సి ఉంది. యాజమాన్యం చెపుతున్నట్లు బాత్రూంలో కాలు జారి పడితే అంత పెద్ద గాయాలు ఎందుకు అవుతాయన్నది సర్వత్రా అనుమానాలు రేకెత్తిస్తున్న ప్రశ్న. కళాశాలలో ఆ సమయంలో ఏమి జరిగి ఉంటుందన్నది అంతుచిక్కడం లేదు. మృతిచెందిన బాలిక బంధువులు సంఘటన స్థలానికి చేరుకుని కారణ్యకు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని, పార్లమెంట్ ఓటు హక్కు కోసం ఇటీవల ఇంటికి వచ్చిందని, అనంతరం కళాశాలకు చేరుకుందని పాత్రికేయుల ముందు వెల్లడించారు. ఏ జబ్బులు లేవని వారు ఘంటాపదంగా తేల్చిచెప్పారు. విద్యార్థిని కారుణ్య మృతిపై సర్వత్రా ఆవేదన వ్యక్తం అయింది. పలు రాజకీయ పార్టీల నేతలు, సంఘాల నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన చేపట్టారు. జరిగిన ఘటనపై పూర్తి విచారణ చేసి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా ... భద్రాచలం పోలీసులు రంగంలోకి దిగి విద్యార్థిని మృతిపై ఆరా తీసారు. భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. కాగా విద్యార్థిని కారుణ్య మృతిపై భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా ... పిటీషన్ వచ్చిన వెంటనే కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని వెల్లడించారు.

### -కళాశాలలో ఘటన గోప్యంపై విమర్శలు

మారుతీ నర్సింగ్ కళాశాలలో విద్యార్థిని కారుణ్య మృతిపై తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో కళాశాల యాజమాన్యం వైఖరిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎందుకు గోప్యత పాటించాల్సి వచ్చిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. జరిగిన ఘటనపై చెప్పే సమాధానాల్లో పొంతన లేకుండా పోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యార్థినిలకు కళాశాలలో రక్షణ లేకుండా పోతుందని పలువురు వెల్లడిస్తున్నారు. కళాశాల, వసతి గృహానికి సరైన రక్షణ చర్యలు తీసుకోవడం లేదని, అందుకే ఇటువంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని వారు విమర్శిస్తున్నారు.

# రెవెన్యూలో అవినీతి తిమింగలం

(మొదటి పేజీ తరువాయి..)

పాస్‌బుక్ కావాలంటే రెండున్నర లక్షల రూపాయలు డిమాండ్ చేశాడని, సదరు రైతు విలేకర్ల ముందు వాపోయాడు. అయితే తొలి విడతా లక్ష రూపాయలు ఇచ్చాడని రెండో దఫా కూడా లక్ష రూపాయలు ఇచ్చినట్లు తెలిపాడు. పాస్ బుక్ కావాలంటే మరో రూ.50వేలు ఇవ్వాలని, పట్టుబట్టాడని దీంతో ఏం చేయాలో తెలియ లేదని, ఇప్పటికి రెండు సంవత్సరాలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని తెలిపారు. దీంతో ఏసీబీ ఆశ్రయించడం జరిగిందన్నారు. ఏసీబీ డీఎస్పీ రమేష్ తన బృందంతో రంగంలోకి దిగారు. ఓ పథకం ప్రకారం స్కెచ్ వేసి రైతు నుంచి రూ.50వేలు ఆశించిన టీడీ భరణిబాబుకు రూ.20వేలు ఇచ్చి పంపారు. ప్రస్తుతానికి రూ.20వేలు తన దగ్గర ఉన్నాయని మరో రెండు రోజుల్లో మిగతా అమౌంట్ సర్దుబాటు చేస్తానని తెలపడంతో రూ.20వేలు నగదు తీసుకుంటుండగా ఏసీబీ బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని నగదును స్వాధీనం చేసుకుని భరణిబాబును తమ ఆధీనంలోకి తీసుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలోను ఇంటి దగ్గర సోదాలు చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో భూ వ్యవహారాలకు సంబంధించి లావాదేవీలు గత రెండు సంవత్సరాలుగా జరిగిన పట్టాపాస్‌బుక్‌ల మార్పిడి వివరాల గురించి ఆరా తీసారు. కాగా బూర్గంపహాడ్ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తూ ఇసుక వ్యవహారంలో డబ్బులు ఆశించి ఏసీబీకు పట్టుపడ్డాడు. ప్రస్తుతం కేసు కోర్టులో నడుస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనపై ఏసీబీ డీఎస్పీ రమేష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రైతుకు పట్టాదారు పాస్ చేస్తానని రూ.50వేలు డిమాండ్ చేయగా రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీటీ భరణిబాబు రూ.20వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం జరిగిందని, ఇతనపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుచనున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే మా టోల్ ఫ్రీ నెంబర్ 1064 ఫిర్యాదు చేయాలని అన్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఇప్పటికి నాలుగు కేసులు నమోదు చేశామని తెలిపారు. ఏసీబీ దాడిలో ఏసీబీ డీఎస్పీ వై.రమేష్, సీఐలు సునీల్‌కుమార్, శేఖర్, మహేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమణల్లో ఫుట్ పాతులు అవస్థలు పడుతున్న పాదచారులు

కోదాట టౌన్,ప్రభాతవార్త: కోదాడ మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారి వెంట పాదచర్ల సంచారానికి ఏర్పాటు చేసిన ఫుట్ పాత్‌లు ఆక్రమణలకు గురికావడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి వెంట వివిధ వాణిజ్య దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ దుకాణాల ముందు పలువురు చిరు వ్యాపారులు తోపుడుబండ్లుతో వ్యాపారాలను నిర్వహించడంతో వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన ప్రజలు బిటి రోడ్డుపై నడవాల్సి వస్తుంది. దీంతో పలుసార్లు ప్రమాదాలకు గురైన సంఘటనలు చోటు చేసుకున్న అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ఆక్రమణలను అడ్డుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని చెప్పోచ్చు, ప్రధాన రహదారితో పాటు పలు వీధులలో డబ్బా కొట్టును ఏర్పాటు చేసుకొని పాదచర్లకు అసౌకర్యం కల్పిస్తున్న ఎలాంటి చర్యలకు మున్సిపాలిటీ అధికారులు



కానీ, ట్రాఫిక్ పోలీసులు కానీ చర్యలు తీసుకోవడం లేదు. దీంతో పట్టణంలోని పలు వీధులలో సంచరించేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రధానంగా అత్యంత రద్దీగా ఉండే బాలికల పాఠశాల వద్ద ఖమ్మం రహదారి వద్ద ఈ సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కోదాడ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని తొలగించాల్సింది, అయినప్పటికీ అధికారులు నేటి వరకు రహదారులను ఆక్రమించుకొని ఏర్పాటు చేసిన ఏ ఒక్క డబ్బా కొట్టును తీసిన దాఖలు లేవు. కోదాడ ఎర్రగుంట చెరువుపై ఏర్పాటు చేసిన వంతెనపై పాదచర్ల తిరిగేందుకు ఏర్పాటు చేసిన స్థలం సైతం ఆక్రమణకు గురికావడంతో బీటీ రోడ్డుపై పాదచారులు నడవాల్సిన పరిస్తితి నెలకొంది. ఈ వంతెన కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ ఎవరూ వీటిపై చర్యలకు ఉపక్రమించడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు పాదచారుల సంచారానికి ఆటంకం కలిగిస్తున్న ఫుట్ పాత్ ఆక్రమణలను తక్షణమే తొలగించాలని పలువురు కోరుతున్నారు. వీటికి తోడు కోదాడ ప్రభుత్వ వైద్యశాల ఎదుట ఏర్పాటు చేసిన డబ్బా కోట్టు వల్ల వైద్యశాలకు వచ్చే వారికి ఇబ్బందులు ఏర్పడుతున్నప్పటికీ నిత్యం ఆ ప్రాంతం నుండి ఆర్డీవో స్థాయి అధికారులు తిరుగుతున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

# రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు

నడిగూడెం,మే23, ప్రభాతవార్త :





రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై ఆరోపణలు చేశారని ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి అన్నారు. నీతి, నిజాయతీకి మారుపేరు అయిన ఉత్తమ్‌పై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. క్రమశిక్షణతో మచ్చలేని నాయకుడిగా ఎదిగిన ఉత్తమ్‌ను రాజకీయంగా ఎదుర్కొలేక ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రజా ఆగ్రహానికి గురి చేసే ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు భయపడుతున్నాయని అన్నారు.

# బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం

నడిగూడెం,మే23, ప్రభాతవార్త :



మండలంలోని వివిధ గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి ఉజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. నడిగూడెం, కేశవాపురం, సిరిపురం, రత్నవరం, తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. పట్టభద్రులను కలిసి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ గెలుపుతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ మాట్లాడుతూ .. నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ కళ్యాణ్, మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, నాయకులు బాలకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, పరబ్రహ్మాచారి, వీరన్న, గురవయ్య, పాపయ్య, ప్రసాద్, బిక్కరాజు,పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

**నడిగూడెం,మే23, ప్రభాతవార్త :** నేటి నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నేడు ఉదయం ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్షకు 72 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఛీఫ్ సూపరింటెండెంట్ శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు నెంబర్‌లను వేశారు. ఇన్విజిలేటర్‌ల నియామకం పూర్తి చేశారు. వేసవి కాలం దృశ్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్ష కేంద్రంలో మంచినీరు, విద్యుత్, వైద్య సౌకర్యాలను కల్పించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం పరీక్ష, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను ఏర్పాటు చేసినట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. పరీక్ష కేంద్రం సమయంలో జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయాలని ఆయన ఆదేశించారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

నడిగూడెం,మే23, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ గురువారం పరిశీలించారు. కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించారా అనే విషయమై ఆరా తీశారు. మండలంలో 1313 మంది గ్రాడ్యుయేట్‌లు ఓటర్లుగా నమోదు కావడంతో ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో ఎంత మంది ఓటర్లు ఓటు వేయనున్నారో తెలుసుకున్నారు. ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండ తగిన సౌకర్యాలు కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా..?

**- ప్రైవేట్ వ్యక్తులకు బర్త్ డే చేయాలంటే ఎవరి పర్మీషన్ కావాలి..- పాల్వంచ ఆస్పత్రి వైద్యాధికారి సమాధానం**

**పాల్వంచ క్రైం, మే 23 - ప్రభాతవార్త:** పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో అనధికారికంగా జరుగుతున్న కార్యక్రమాలు, ప్రైవేట్ వ్యక్తుల బర్త్ డేలు... ప్రైవేట్ ల్యాబ్‌ల నిర్వాహకులు వచ్చి శాంపిల్స్ సేకరణ తదితర విషయాల గురించి పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారిని వివరణ కోరగా... ఆయన ఇచ్చిన సమాధానం... 'మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే నాకు చూపించండి... నా దగ్గరకు తీసుకురండి...'' అని చెప్పడం ఆశ్చర్యాన్ని కలగచేస్తోంది. ఓ ప్రైవేట్ వ్యక్తికి స్వయంగా వైద్యులు, సిబ్బంది దగ్గరుండి మరి కేక్ కట్ చేసి శాలువ కప్పి వేడుకలు నిర్వహించడం ఏంటని అడిగితే... దానికి ఏదైనా అనుమతులు ఉన్నాయా అని అంటే... అలాంటి వాటికి ఎవరు అనుమతులిస్తారు... మనమే చేసుకోవాలంటూ సదరు అధికారి చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో జరుగుతున్న కార్యక్రమాలపై వివరణ కోరేందుకు 'వార్త' విలేఖరి ప్రయత్నించగా... వైద్యాధికారే స్వయంగా చెప్పిన సమాధానాలు ఇవి... అంటే తమ ఇష్టానుసారంగా, ఇష్టారాజ్యంగా చేసుకోవచ్చు కానీ అధికారులు అనుమతులు ఇవ్వరు... అయినా వీటికి కూడా అనుమతులు తీసుకోవాలా అంటూ చెప్పడం, ప్రైవేట్ వ్యక్తులు వచ్చి శాంపిల్స్ కలెక్ట్ చేసుకుంటున్నారు... మీరెందుకు వారిని అనుమతిస్తున్నారని అడిగితే ప్రైవేట్ ల్యాబ్ వారు వచ్చినట్లు మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని ఎదురు ప్రశ్నవేయడం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని, సిబ్బంది, వైద్యులు పేదలకు మెరుగైన వైద్యం అందించకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి దృష్టి సారించి ఈ సంఘటనలపై విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

# పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**లక్ష్మీదేవిపల్లి, మే 23 - ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని బూడిదగడ్డకు చెందిన గోరంట్ల నారాయణ రాజు (50) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొత్తగూడెం వెల్డింగ్ షాపులో పనిచేస్తున్న ఇతను తల్లి వద్ద ఉంటున్నాడు. నిత్యం మద్యం తాగడంతో ఇంట్లో మందలించారు. దీంతో బుధవారం రాత్రి ఇంట్లో నుంచి బయటికి వచ్చిన మృతుడు హేమచంద్రాపురం రైల్వే ట్రాక్ పక్కన పొలాల్లో పురుగుమందు తాగి మృతి చెందాడు. ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.







# ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**చుంచుపల్లి, మే 23 - ప్రభాతవార్త:** ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని అన్నారు. స్థానిక మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టీపీసీసీ ఎన్నికల మేనేజ్‌మెంటన కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్, కో కన్వీనర్ కత్తి వెంకటస్వామిలు పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఐదు హామీలను ఇపనపటికే రాష్ట్రంలో అమలు చేస్తున్నామని, మిగిలిన రైతు రుణమాఫిని ఆగస్టు 15వ తేదీ నాటికి చెల్లిస్తామని స్వయం సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన మెజార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నకు ఇవ్వాలని కోరారు. ఈ



సమావేశంలో నాగ సీతారాములు, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, తోట దేవీప్రసన్న, కనకయ్య, డాక్టర్‌శంకర్ నాయక్, కోనేరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 10తర్వాత బీఆర్ఎస్ ఖాళీ...: రఘునందన్‌రావు

**కొత్తగూడెం, మే 23 - ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి నియోజకవర్గ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం గురువారం కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్‌లో జరిగింది. బీజేపీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన ఈ సమ్మేళనంలో బీజేపీ ముఖ్య నాయకులు రఘునందన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ... విద్యావంతుడు, నిస్వార్థపరుడు అయిన బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. పట్టభద్రులు నమ్మకంతో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే తన స్వలాభం కోసం రాజీనామా చేసి మధ్యంతర ఎన్నికలకు కారణమయ్యాడని అన్నారు. తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని అడగడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ప్రశ్నించే తత్వం ఉన్న వ్యక్తి అని అలాంటి వ్యక్తికి ఓట్లు గెలిపిస్తే తన నోటికి తాళం వేసినట్లేనన్నారు. ప్రతీనిత్యం అధికార పార్టీని ప్రశ్నించే మల్లన్న అధికార పార్టీ అభ్యర్థిగా గెలిపొందితే ఇక ఎవరిని ప్రశ్నిస్తారని అన్నారు. ఏ మార్పు కావాలని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకున్నారో నేడు ఆ మార్పు జరిగిందా అని అడిగారు. విజ్ఞులైన మేధావులు ఆలోచన చేయాలన్నారు. మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. జూన్ 10వ తేదీ తర్వాత బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని, కేవలం ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే మిగిలి ఉంటారని జోస్యం పలికారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా చైతన్యవంతమైన జిల్లా అని, పాలమూరు లాంటి మారుమూల ప్రాంతంలో యూనివర్సిటీ ఉందని, ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ఒక్క యూనివర్సిటీ కూడా రాకపోవడం శోచనీయమన్నారు. జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్, నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి



**ముదిగొండ, మే 23, ప్రభాతవార్త :** వ్యవసాయ పనులు చేస్తుండగా మంచినీటి కోసం వెళ్ళి వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ముదిగొండలో చోటు చేసుకుంది. పోలీస్‌లు తెలిపిన కథనం ప్రకారం.... గురువారం ఉదయం 11గంటలకు యమల రాము (40) ట్రాక్టర్ డ్రైవర్ బావి దగ్గరికి వెళ్ళగా ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడని మృతుడి సోదరి కందిమల్ల సరస్వతి ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారని ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ముదిగొండ ఎస్సై జి నరేష్ తెలిపారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**పాల్వంచ క్రైం, మే 23 - ప్రభాతవార్త:** కడుపునొప్పి తాళలేక ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై పాల్వంచ రూరల్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన ఎల్లావుల వెంకటేశ్వర్లు(34) స్థానికంగా కూలిపని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత రెండేళ్లుగా కడుపునొప్పితోబాధపడుతున్నాడు. ఆ బాధను తాళలేక మద్యానికి సైతం బానిసయ్యాడు. బుధవారం రాత్రి కడుపునొప్పి తీవ్రమవడంతో తనకు బ్రతకాలని లేదని తాను చనిపోతానని కుటుంబ సభ్యులకు చెప్పాడు. కానీ కుటుంబ సభ్యులు అతని మాటలను సీరియస్‌గా తీసుకోలేదు. కడుపునొప్పి వచ్చిన ప్రతీ సందర్భంలో అలానే చెప్పాడని భావించారు. ఇంట్లోని అందరూ నిద్రించిన సమయంలో ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డు దూలానికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుమారుడు లేవి చూడగా ఉరికి వేలాడుతున్న తండ్రిని చూసి బోరున విలపించాడు. కుటుంబ సభ్యులు నిద్రలేచి పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతుడి సోదరు నాగరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆర్టిజన్ ఆత్మహత్య

**పాల్వంచ క్రైం, మే 23 - ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులు తాళలేక కేటీపీఎస్ ఆర్టిజన్ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై పాల్వంచ పట్టణ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. ఇంద్ల రవి (38) స్థానిక కేటీపీఎస్ కర్మాగారంలో ఆర్టిజన్‌గా పనిచేస్తున్నాడు. భార్య రమ్యకృష్ణతో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మూడవ బిడ్డను కనడానికి రమ్యకృష్ణ కోదాడలోని తన పుట్టింటికి నాలుగునెలల క్రితం వెళ్లింది. అప్పటి నుంచి స్థానికంగా రాంనగర్‌లో ఓ ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్న రవి తనకు వచ్చే జీతంతో అధికశాతం భార్యకు పంపించడానికి వినియోగిస్తుండటంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. మానసికంగా కృంగిపోయిన రవి ఉదయం తనగదిలో పురుగు మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన అతని రూమేట్ హుటాహుటిన పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కొత్తగూడెం తరలించారు. చికిత్స పొందుతూ రవి మృతి చెందాడు. రవి భార్య రమ్యకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఏఎస్సై రాఘవయ్య తెలిపారు.

## మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

**కొత్తగూడెం అర్బన్, మే 23 - ప్రభాతవార్త:**



కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థితీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ ప్రచారం చేశారు. పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి మల్లన్నకు ఓట్లు వేయాలని వేడుకున్నారు. చుంచుపల్లి మండలంలోని సర్వారం గ్రామంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాగ సీతారాములు, శివప్రసాద్, పాల్, రావి రాంబాబు, శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.




## గురుకులం కళాశాలలో కౌన్సిలింగ్ విజయవంతం

### -ఆర్సీవో గురుకులం వెంకటేశ్వరరాజు

భద్రాచలం, ప్రభాతవార్త :



ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ గురుకులాల సంస్థ కార్యదర్శి సీతామాలక్ష్మి ఆదేశానుసారం ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా గిరిజన గురుకులం ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశంనకు సంబంధించిన కౌన్సిలింగ్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆర్సీవో గురుకులం వెంకటేశ్వరరాజు అన్నారు. గురువారం భద్రాచలంలోని గిరిజన గురుకులాల కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కౌన్సిలింగ్ విజయవంతంగా ముగిసింది. ఈ కౌన్సిలింగ్‌ను గిరిజన గురుకులం ప్రాంతీయ సమన్వయ అధికారి తుమికి వెంకటేశ్వరరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యావకాశాలను గిరిజన పిల్లలు సద్వినియోగం చేసుకుని ఉన్నత రంగాలలో స్థిరపడాలని పిలుపునిచ్చారు. స్పాట్ కౌన్సిలింగ్‌లో ఉభయ ఖమ్మం జిల్లాలోని భద్రాచలం, సుదిమళ్ల, మణుగూరు, కొత్తగూడెం, అన్నపురెడ్డిపల్లి, అంకంపాలెం, వైరా తదితర 7 గిరిజన గురుకుల బాలికల కళాశాలల్లో ఖాళీగా ఉన్న 585 సీట్లకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించామని ఈ కౌన్సిలింగ్‌కు వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 700ల మందికి పైగా బాలికలు హాజరయ్యారని తెలిపారు. ఈ కౌన్సిలింగ్‌లో సుదిమళ్ల కళాశాల ప్రిన్సిపల్ బి.అరుణకుమారి, భద్రాచలం గిరిజన గురుకులం ప్రిన్సిపల్ ఎం.దేవదాసు, మణుగూరు కళాశాల ప్రిన్సిపల్ ఏ.పద్మావతి, కొత్తగూడెం కళాశాల ప్రిన్సిపల్ అరుణ, అన్నపురెడ్డి కళాశాల ప్రిన్సిపల్ కవిత, అంకంపాలెం ప్రిన్సిపల్ డేవిడ్, వైరా కళాశాల వైస్ ప్రిన్సిపల్ మేరీ, జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన లెక్చరర్లు, టీచర్లు, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల కార్డన్ సెర్చ్

### -సుజ్ఞానపురం గ్రామంలో పత్రాలు లేని 15 ద్విచక్రవాహనాలు స్టేషన్‌కు తరలింపు

### -గుడుంబా తయారీదారులకు పోలీసుల కౌన్సిలింగ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని చత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న సుజ్ఞానపురం గ్రామంలో దుమ్ముగూడెం పోలీసులు గురువారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌ను నిర్వహించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా సీఐ డీ.అశోక్ దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి సుజ్ఞానపురం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్‌ను నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో ఎటువంటి పత్రాలు లేకుండా ఉన్న 15 మోటార్ సైకిళ్లను గుర్తించి దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇటీవల కాలంలో దుమ్ముగూడెం పోలీసులు వాహన తనిఖీల్లో భాగంగా సుజ్ఞానపురం గ్రామానికి చెందిన వారే అక్రమ సారాను తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. గుడుంబాపై ఉక్కుపాదం మోపేందుకు పోలీసులు ఈ కార్డన్ అండ్ సెర్చ్‌ను నిర్వహించారు. నాటు సారా తయారీ, అమ్మకాలు జరగకుండా గ్రామస్తులకు తగు కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామపెద్దల చేత నాటుసారా తయారీ అమ్మకాలు చేయమని హామీలను తీసుకున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్సైలు పీ.కేశవరావు, పీ.గణేష్, పోలీసు సిబ్బంది సీఆర్పీఎఫ్ 141 బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు

### -సీపీఐ(ఎం.ఎల్)మాస్‌లైన్ ప్రజాపంద

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రానున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నామని సీపీఐ(ఎం.ఎల్)మాస్‌లైన్ ప్రజాపంద డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం వీరభద్రం అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా కొండా చరణ్ పాల్గొని మాట్లాడుతూ .. మత సామరస్యాన్ని లౌకిక వాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకు మద్దతు ఇస్తున్నామని, విద్యావంతుడైన తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దాసరి సాయన్న, శంకర్‌బాబు, వీరన్న, సత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన చిన్నారికి చిన్నఅరుణాచల ట్రస్ట్ ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని కొత్తదంతెనం గ్రామానికి చెందిన చాణిక్య అనే చిన్నారి ఇటీవల వేడిపాలు పడి చిన్నారి శరీరానికి గాయాలయ్యాయి. ఈ క్రమంలో భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చాణిక్య కుటుంబాన్ని నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచలక్షేత్ర ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య చికిత్సల కొరకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించాడు. చాణక్య త్వరగా కోలుకోవాలని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ భద్రాచలం పట్టణంలోని నియోజకవర్గం నాయకులు మానె రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ గిరిజన బీఈడీ కళాశాల, రిటైర్డ్ పెన్షనర్స్ కార్యాలయం, పలు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలను, అధ్యాపక, ఉపాధ్యాయ బృందాలను కలిసి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అకోజు సునీల్‌కుమార్, డానియేలు ప్రదీప్, రామకృష్ణ, చిట్టిమల్ల అనిల్, వింజం నాగసాయి, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నను గెలిపించండి

### -బెల్లంకొండ వాసుదేవరావు

సారపాక, ప్రభాతవార్త :



ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బూర్గంపహాడ్ బీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావు, శుక్రవారం ఒక ప్రకటనలో పట్టభద్రులను కోరారు. ఓ నిఖార్సైన జర్నలిస్టుగా తీన్మార్ మల్లన్న నిరుద్యోగులకు అండగా చట్టసభల్లో వారి తరుపున ప్రశ్నించే గొంతుకై నిలుస్తాడని అన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## తీన్మార్ మల్లన్న భారీ విజయానికి అంతా కృషి చేయాలి: తెల్లం వెంకట్రావు

### -ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

చర్ల ప్రభాతవార్త:

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు భారీ విజయాన్ని అందిద్దామని, ఇందుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేషంగా కృషి చేయాలని కాంగ్రెస్ భద్రాచలం ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గురువారం చర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమావేశంలో ప్రసంగించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టభద్రులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ప్రజా గొంతుకను చట్టసభల్లో వినిపించేందుకు తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ చేద్దామని అన్నారు. ప్రతి గ్రామంలో కమిటీ ఏర్పడి క్షేత్రస్థాయిలో పట్టభద్రుల ఓట్లు అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తోటకూరా రవిశంకర్, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు జవ్వాది రవి, చీమలమర్రి మురళి, కుమార్ రాజా, గుండేపూడి భాస్కర్, సతీష్, బండి వేణు, రాధాకృష్ణ, ఇర్ప శ్రీనివాస్, వరప్రసాద్, మాజీ ఎంపీటీసీ మడకం పద్మ, అల్లం ఈశ్వర్, నాగరాజు, వినోద్, యలము రమేష్, రూంజా రాజా తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

మధిరరూరల్, మే 23, (ప్రభాతవార్త):
నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అధ్యక్షతన జరిగిన మండల, పట్టణస్థాయి ఎమ్మెల్సీ సన్నాహాక సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే చట్టసభల్లో మన గొంతుకై వినిపిస్తాడని,



నిరుద్యోగ యువతీయువకులకు అండగా నిలబడతాడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎక్కుపెట్టిన నాయకుడు మన తీన్మార్ మల్లన్న అని అలాంటి నాయకత్వం కలిగిన నాయకుడని చట్టసభలకు పంపించి మన గొంతుకను వినిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చావా వేణు, మిరియాల రమణగుప్తా, దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, చిలివేరు బుచ్చిరామయ్య, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, పాటిబండ్ల సత్యంబాబు, నిడమానూరి వంశీకృష్ణ, యన్నం కోటేశ్వరరావు, మువ్వా వెంకయ్యబాబు, షేక్.జహంగీర్, గోపి తెలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేందర్, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రీ పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తోలకాలు

**పర్మిషన్ ఇచ్చాం మాకేం తెలియదంటున్న అధికారులు- కాంగ్రెస్ జిల్లా నాయకుడి కనుసన్నల్లోనే మట్టి తోలకాలు**

**చోద్యం చూస్తున్న రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయశాఖ అధికారులు**

(మధిరరూరల్-(ప్రభాతవార్త):
మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి చెరువు నుంచి అక్రమంగా మట్టి తోలకాలు సాగిస్తున్నారు. చెరువు నుంచి టిప్పర్ లారీల ద్వారా ఇల్లెందులపాడులోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పక్కన ఒక కమర్షియల్ ల్యాండ్‌కు వేలాది ట్రక్కుల మట్టిని తోలి డంప్ చేస్తున్నారు. అధికారులు మాత్రం మాకున్న సమాచారం మేరకే పర్మిషన్ ఇచ్చామంటూ మాట దాటవేస్తున్నారు. ఒక చెరువులో పెద్ద టిప్పర్లు పెట్టి ఇతర ప్రాంతాలకు మట్టిని తరలించడాన్ని కమర్షియల్ అనరా ఇది అధికారులకు తెలియదా అంటూ పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ జిల్లా నాయకుడి ప్రలోభాలకు లొంగి అధికారులు తెలిసి తెలియనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తోన్నాయి. చెరువుల్లోని మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకున్న



దాఖలాలు లేవని రైతులు ఆరోపిస్తున్నారు. మడుపల్లి చెరువు నుంచి వేలాది ట్రక్కుల మట్టిని మడుపల్లి హైస్కూల్ పక్కన ఒక బడా నాయకుడి అండదండలతో భారీగా తరలించి అక్కడ ప్లాట్లకు తోలుతున్నారు. ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసినప్పటికీ వారు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే వారికే డబ్బులు ముట్టినా ఏమోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలోని మధిర మండలంలోని పలు చెరువుల నుంచి అక్రమంగా మట్టి తోలకాలు జరుగుతున్నట్లు పలు పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు



నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. చెరువుల్లోని మట్టిని రైతుల పేరు చెప్పి కొంతమంది అక్రమార్కులు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. అక్రమంగా మట్టి తోలకాలు జరుగుతున్నా రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులు కాసులకు కక్కుర్తి అక్రమార్కులకు పర్మిషన్లు ఇస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి తోలకాలకు అడ్డుకట్ట వేయాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# గులాబీకి గుడ్ బై కమలానికి జై

## వందనం మాజీ సర్పంచ్ దంపతులు బిజెపి తీర్థం.

చింతకాని, మే 23,, (ప్రభాతవార్త) :
కేంద్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఖమ్మంలో జరిగిన బీజేపీ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... దేశ ప్రధాని మోదీ పాలనలో ప్రజలందరి జీవితాలకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. మోడీజీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ఇన్సూరెన్స్ పథకాలు ఆరోగ్య భీమా ఇలా చెప్పుకుంటూ పోతే బీజేపీ పాలనలో పేద ప్రజలకు అందాల్సిన ప్రతిఫలాలు అనేకం... అందించామని, అది చూసే ప్రజలు ఆకర్షితులుగా మారి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. మొన్న జరిగిన



పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలు సాధించి మళ్ళీ మోదీ ప్రధానమంత్రి అవుతాడని, దీంట్లో ఏలాంటి అభ్యంతరం లేదని అనుమానాలు లేవని ప్రజలకు తెలిపారు. బీజేపీ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు, నాయకులకు ఏలాంటి ఇబ్బందులు ఎదురైనా దగ్గరుండి వాటిని పరిష్కరించే బాధ్యత బీజేపీ పార్టీకి తీసుకుంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం వందనం మాజీ సర్పంచ్ కోరిపల్లి సునీత, శ్రీను దంపతులు టీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, ఆలస్యం ప్రసాద్, రామారావు, కోరిపల్లి శ్రీను, కొండల్ పానకాలరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## నిరుపయోగంగా పబ్లిక్ టాయిలెట్స్

**నీరు ఉన్నా నిర్వాహణ లోపం-దుర్గంధంతో ప్రజలు దూరం**



బోనకల్, మే 23, (ప్రభాతవార్త)
మండల కేంద్రంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్స్ నిరుపయోగంగా పడి ఉన్నాయి. నిర్వాహణ లేకపోవడంతో నీరు ఉండి కూడా శుభ్రంగా లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రం వచ్చిన మహిళలు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండలాధికారులు వాటి నిర్వహణను గాలికి వదిలేయడంతో దుర్గంధ భరితంగా మారాయి. నీరు ఉండి శుభ్రం చేసే వారు లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. కలెక్టర్ ఆదేశాలతో హంగు ఆర్భాటంతో ఏర్పాటు చేసినా ఆరు నెలల నుంచి ప్రజలు వాటిని వాడుకోలేని దుస్థితి నెలకొంది. బోనకల్ పంచాయతీ ప్రత్యేకాధికారుల పాలనలో పారిశుధ్యం పడకేసినట్టుగా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పేరుకే మండల కేంద్రం కానీ సౌకర్యాలు ఏమీ ఇక్కడ కనిపించవు. మండల కేంద్రంలోనే ఇలా ఉంటే ఇక గ్రామాల్లో పారిశుధ్యం ఎలా ఉందో ఆలోచించాలని పలువురు అంటున్నారు. పబ్లిక్ టాయిలెట్స్ ఉపయోగంలోకి తేవాలని లేని పక్షంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ప్రజలు అంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందిస్తారో లేదఓ చూడాలి.

## బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించండి

మధిరరూరల్, మే 23, (ప్రభాతవార్త):



వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం బీఆర్ ఎస్ నాయకులు ప్రచారం చేశారు. గురువారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలోని పట్టభద్రులను కలిసి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మొండితోక జయాకర్, పల్లపోతు వెంకటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, గద్దల స్వామి పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి



మధిరరూరల్, మే 23, (ప్రభాతవార్త):
ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లాపరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ కోరారు. గురువారం మధిర టీవీఎం వాకర్స్‌ను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదునెలలు గడిచినా నేటికీ ఆరు గ్యారెంటీలను అమలుచేయలేదని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి చట్టసభలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. చట్టసభల్లో తన గొంతుక విన్పించే నాయకుడు రాకేశ్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అరిగె శ్రీనివాసరావు, జేవీ.రెడ్డి, నర్సింహారావు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి: కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:

వర్షాలు పడే అవకాశం ఉన్న దృష్ట్యా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గురువారం సూజాతనగర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు కొనుగోలు కేంద్రంలోని ధాన్యం వర్షాలకు తడవకుండా టార్పాలిన్లతో కప్పి ఉంచాలన్నారు. సేకరించిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యంలో



తేమశాతం అధికంగా ఉందని 17శాతం వచ్చే వరకు ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్డీవో విద్యాచందన, పౌరసరఫరాల



కార్పొరేషన్ మేనేజర్ త్రినాథ్‌బాబు, పౌరసరఫరాల అధికారి రుక్మిణి, వ్యవసాయ అధికారి బాబురావు, సహకార అధికారి ఖుర్షిద్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సకాలంలో ఏకరూపదుస్తులను అందించాలి: కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త

విద్యార్థులకు సకాలంలో ఏకరూప దుస్తులను అందించేలా ప్రణాళికయుక్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గురువారం కొత్తగూడెంలోని మహిళాశక్తి కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, బీసీ, ఎస్టీ, ఎస్సీ గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల ఏకరూప దుస్తుల కుట్టుపని స్వయంసహాయకబృందాలకు కేటాయించడం ద్వారా వారికి ఆర్థికంగా చేయూత కల్పిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 63,399మంది విద్యార్థులకు 1,26,677 మీటర్ల వస్త్రం(క్లాత్) అవసరమవుతుండగా ఈనెల 20నాటికి 1,16,167మీటర్ల క్లాత్ జిల్లాకు చేరుకుందని దానిని 23 మండలాలకు సరఫరా చేసినట్లు తెలిపారు. ఇంకా 10,510మీటర్ల క్లాత్ రావాల్సి ఉందన్నారు. విద్యార్థుల ఏకరూప దుస్తులను రూపొందించే పనిని జిల్లాలోని




93మహిళాశక్తి కుట్టు బృందాలకు అప్పగించామన్నారు. అనంతరం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అన్నిమండలాల్లో ఇప్పటి వరకు రూపొందించిన ఏకరూపదుస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏకరూప దుస్తుల రూపకల్పనలో జాప్యం పట్ల అసహనాన్ని వ్యక్తం చేశారు. దుస్తుల తయారి పనులను సరైన కొలతలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల ప్రారంభం నాటికి విద్యార్థులకు దుస్తులను అందించేలా ప్రణాళికలను రూపొందించుకోవాలని, రోజువారి లక్ష్యాలను నిర్దేశించుకొని పనులు పూర్తి చేయాలన్నారు. రోజువారిగా పూర్తిచేసిన వివరాలపై నివేదికలను అందించాలని, పూర్తి చేసిన దుస్తులను పాఠశాలలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ విద్యాచందన, డీఈవో వెంకటేశ్వరాచారి పాల్గొన్నారు.

# పాఠశాలలో అసౌకర్యాలు ఉండొద్దు: కలెక్టర్ ప్రియాంక ఆల



కొత్తగూడెం కలెక్టరేట్, మే23 - ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా పనులను చేపట్టాలని కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గురువారం సూజాతనగర్ మండలం వేపలగడ్డలోని ఎంపీపీఎస్ పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఎలక్ట్రిక్ పనులను పరిశీలించిన కలెక్టర్ విద్యుత్ తీగలు బయటకు వేలాడటం, నాణ్యతలోపాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులను తాత్కలిక పద్ధతుల్లో కాకుండా శాశ్వత ప్రాతిపదికన ఉండేలా చూడాలన్నారు. తాగునీరు, నిర్మాణ పనులు, ఫ్యాన్లు, లైట్లు, మరుగుదోడ్ల ఏర్పాట్లలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు. పాఠశాలను పున:పరిశీస్తామన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి బడుల్లో అన్ని వసతులను కల్పించి, సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, తహసిల్దార్ శిరీష, తహసిల్దార్ పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డీఎంఎఫ్టీ పనుల్లో పురోగతి కనిపించాలి: కలెక్టర్ ప్రియాంక ఆల



కొత్తగూడెం కలెక్టరేట్, మే23 - ప్రభాతవార్త:

డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (డీఎంఎఫ్టీ) ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న పనులపై పూర్తిస్థాయి నివేదికలను అందించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఎంఎఫ్టీ పనులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న పనులను అన్ని ఏజెన్సీలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న పనుల వివరాలు, పురోగతిలో ఉన్న పనులు, అసలు మొదలుపెట్టని వాటి వివరాలు, పూర్తి చేసిన పనుల క్వాలిటీ కంట్రోల్ నివేదికలను శనివారం సాయంత్రంలోగా అందజేయాలని అధికారులను ఆదేశించారు.

## రమణయ్య మృతికి కొత్వాల సంతాపం



పాల్వంచ క్రైం, మే 23 - ప్రభాతవార్త:

పాల్వంచ మండల పరిధిలోని దంతెలబోర గ్రామ రైతు ఎల్లంకి రమణయ్య అనారోగ్యంతో మరణించారు. గురువారం దంతెలబోరలోని ఆయన స్వగృహంలో మృతదేహానికి డీసీఎంఎస్ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండం వెంకన్న, చౌగాని పాపారావు, మెంటం రాము, పోలెబోయిన కన్నయ్య, బానోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రఘునందన్‌రావును కలిసిన బీజేపీ నాయకులు

కొత్తగూడెం అర్బన్, మే 23 - ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కొత్తగూడెం విచ్చేసిన మాదవనేని రఘునందర్‌రావును బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భద్రాచలం రాములవారి మెమోం టోను అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొనిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి: చిలుకూరి రమేష్




జూలూరుపాడు, మే 23 - ప్రభాతవార్త:

ఉమ్మడి వరంగల్ నల్గొండ, ఖమ్మం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపు కోసం జూలూరుపాడు గ్రామంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ ఎమ్మెల్సీ ఓటర్లను గ్రాడ్యుయేట్లను ఉద్యోగస్తులను ఇంటింటికి తిరిగి కలిసి ప్రచారం చేశారు. ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ నెల 27వ తేదీన జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విద్యావంతుడు, నిజాయితీ పరుడు, తెలంగాణ పోరాట ఉద్యమకర్త అయిన ప్రేమేందర్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిపురపు ప్రసైఆద్, గోపాలరావు, పుల్లారావు, కిరణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల ఉపాధికై ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నదే

పాల్వంచ, మే 23 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులు గత పది సంవత్సరాల నుంచి ఉపాధి అవకాశాలు లేక దుర్భర జీవితాన్ని సాగిస్తున్నారని, వారి సమస్యల పరిష్కారంకై కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, వారికై ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నదేనని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు గురువారం పాల్వంచ మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, సీనియర్ అడ్వకేట్ తుమ్మల



శివారెడ్డి, బానోత్ అనీత, మాజీ జెడ్పీటీసీ మాలోత్ నందా నాయక్, బాదర్ల జోషి, పెండి రామిరెడ్డి, ధర్మసోత్ రామదాసు, రాములు, సేవ్యా, కుమార్, నరేష్, దంతోజు కామాచారీ, బ్రహ్మాచారీ, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నకిలీ విత్తనాలను కొని మోసపోకుండా అవగాహన కల్పించాలి



చంద్రుగొండ, మే 23 - ప్రభాతవార్త:
రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోకుండా వారికి అవగాహన కల్పించాలని అశ్వారావుపేట ఏడీఏ అఫ్జల్‌బేగం విత్తన డీలర్లు, వ్యవసాయశాఖ సిబ్బందికి ఆదేశించారు. చంద్రుగొండలో గురువారం వ్యవసాయశాఖ, పోలీసు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తన



డీలర్ల అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు వారికి ఖచ్చితమైన బిల్లు ఇవ్వాలన్నారు. పంట పూర్తయ్యే వరకు కొనుగోలు చేసిన బిల్లు, వాటికి సంబంధించిన వస్తువులను దాచిఉంచుకోవాలన్నారు. ఏఈవోలు ప్రధానంగా వారివారి పరిధిలోని రైతులకు విత్తనాల కొనుగోలు విషయమై అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు సమాచారం వస్తే తక్షణమే వ్యవసాయ శాఖాధికారులకు తెలియజేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన రైతులందరూ మోసపోయే ప్రమాదం ఉందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని విత్తన డీలర్లు వ్యాపారం చేయాలన్నారు. ఎస్సై మాచినేని రవి మాట్లాడుతూ... నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామన్నారు. రైతులకు మేలు రకం వితనతనాలు విక్రయించాలని, వాటికి సంబంధించిన బిల్లులు ఇవ్వాలన్నారు. గ్రామాలకు నకిలీ విత్తనాలు వచ్చినట్లు సమాచారం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, చంద్రగొండ మండలాల డీలర్లు, ఏవోలు వినయ్, కరుణామయి, నవీన్, అనూష, ఏఈవోలు పాల్గొన్నారు.

## చంద్రుగొండ పీహెచ్‌సీని తనిఖీ చేసిన అడిషనల్ డీఎంహెచ్‌వో

చంద్రుగొండ, మే 23 - ప్రభాతవార్త:



జిల్లా అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ చంద్రుగొండ పీహెచ్‌సీని గురువారం ఆకస్మికంగా సందర్శించారు. పీహెచ్‌సీలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అన్ని రికారుడలు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. కురుస్తున్న వర్షాల దృష్ట్యా వైద్య సిబ్బంది




అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట డాక్టర్ తనూజ, హెడ్ నర్స్ శోభారాణి, ఫార్మాసిస్టు లక్ష్మీ, హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మల్లన్న గెలుపు కోసం ప్రచారం



రుద్రంపూర్, మే 23 - ప్రభాతవార్త:
ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఏరియా వర్క్‌షాప్, ఎంవీటీసీ, సివిల్ డిపార్ట్‌మెంట్‌లలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రచారం చేశారు. మే 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంతోటి నాగేశ్వరరావు, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, జల్లి కిరణ్, భీముడు, వెంకటసేశ్వామి, రవీందర్, మంగ రమేష్, లెనిన్‌బాబు, గోపాల్, శ్రీమన్నారాయణ, బాబుదీన్, రాజు, కొప్పుల కుమార్, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో కారు బీభత్సం



పాల్వంచ క్రైం, మే 23 - ప్రభాతవార్త:
పాల్వంచ పట్టణ పరిధిలోని ఇందిరాకాలనీ వద్ద రోడ్డు ప్రమాదంలో కారుబీభత్సం సృష్టించింది. రోడ్డుపక్కన ఫుట్‌పాత్‌పై ఉన్న వ్యక్తిని గురవయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. కారు అదుపుతప్పి ఫుట్‌పాత్ ఎక్కి కరెంట్ స్తంభాన్ని ఢీ కొట్టింది. అంతటితో ఆగక పక్కనే ఉన్న గురవయ్య అనే వ్యక్తిపై దూసుకెళ్లింది. కారులో ఎయిర్ బెలూన్లు ఓపెన్ కావడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. గాయాలైన వ్యక్తిని పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## మల్లన్న గెలుపు కోసం ప్రచారం



పాల్వంచ, మే 23 - ప్రభాతవార్త:
తీన్మార్ మల్లన్న గెలుపు కోసం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ప్రచారం చేశారు. పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిని మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సాబీర్‌పాషా, నూకల రంగారావు, ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణ, కొమ్మరాజు విజయ్, ఉప్పుశెట్టి రాహుల్, ఒలపల్లి రాంబాబు, పాషా, భార్గవ్, సూర్య పాల్గొన్నారు.

## రాకేష్‌రెడ్డికి ఓటు వేయండి: సునీత మహేందర్ రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:
ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో భాగంగా గురువారం రాజాపేటలో ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఉద్యోగస్తులను, యువకులను కలిసి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని గురువారం అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపితే ప్రభుత్వం మెడలు వంచి నిలదీసే దమ్మున్న వ్యక్తి రాకేష్ రెడ్డి అని చెప్పారు.. విజ్ఞులు విద్యావంతులు అందరూ ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపాగని బాలమణి యాదగిరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షుల గొల్లపల్లి రామ్ రెడ్డి, పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, చింతలపూరి వెంకటరామిరెడ్డి, సట్టు తిరుమలేష్, ఎర్ర గోకుల జస్వంత్, పల్లె సంతోష్ గౌడ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## నేడు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష - ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 23 - ప్రభాతవార్త:
ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలలో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతో పాటుగా, వ్యవసాయ డిప్లమా, వెటర్నరీ డిప్లమా ప్రవేశం కోసం జరిగే పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్ష పాలిసెట్ 2024ను ఈ నెల 24వ తేదీన నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు కోఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ నాగముని నాయక్, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ సత్యనారాయణ, డిపార్ట్‌మెంట్ స్పెషల్ అబ్జర్వర్ భీంజీలు తెలిపారు. కొత్తగూడెంలోని 6 కేంద్రాల నుంచి 1755 మంది విద్యార్థులు హాజరు కాబోతున్నట్లు తెలిపారు. విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి ఒక గంట ముందుగానే ఉదయం 10 గంటలకు అనుమతిస్తారని, నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని అన్నారు.

### మల్లన్న గెలుపు కోసం సాబీర్‌పాషా విస్తృత ప్రచారం



కొత్తగూడెం, మే 23 - ప్రభాతవార్త:
ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న గెలుపు కోసం సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఎల్ఐసీ కార్యాలయం, బ్యాంకులు, విద్యాసంస్థల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుసుకొని ప్రచారం చేశారు. కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా సాబీర్‌పాషా మాట్లాడుతూ... గతంలో ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి పట్టభద్రుల సమస్యలను గాలికి వదిలేసి కేసీఆర్‌కు ఊడిగం చేయడంతోనే కాలం వెళ్లదీశారని అన్నారు. ఆరేళ్ల పదవిని కట్టబెడితే పదవి నుంచి తప్పుకొని ఉప ఎన్నికకు కారణమయ్యాడని విమర్శించారు. రాజధానికే పరిమితమైై బీజేపీ అభ్యర్థికి ఓట్లడిగే అర్హత లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, ఫహీమ్, జర్పుల ఉపేందర్, బోయిన విజయకుమార్, మాచర్ల శ్రీనివాస్, సత్యనారాయణచారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండల కేంద్రంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్న బ్యాలెన్స్‌లో సీరియల్ నెంబర్ 2 మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా కోరుతూ రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేదార్ గౌడ్, టౌన్ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రంగోల శ్రీను, పుల్లం గారి పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేత కుమారుడి దాష్టీకం

**ప్రేమించాను పెళ్లి చేసుకుంటానని చెప్పి గర్భవతిని చేసి మోసం**

**పెళ్లి జరిపిస్తామని చెప్పి గర్భాన్ని విచ్ఛిన్నం చేసిన యువకుడి తల్లిదండ్రులు**

**చావు బతుకుల మధ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతి**

**యువకుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలింపు**

**ఖమ్మం రూరల్, మే 23, ప్రభాతవార్త:**
ప్రేమించాను పెళ్లి చేసుకుంటానని చెప్పి ఓ యువతిని ఓ బీఆర్ఎస్ నేత కుమారుడు లొంగ తీసుకొని గర్భవతిని చేశాడు. సదరు యువతి పెళ్లి చేసుకోవాలని నిలదీయడంతో తల్లిదండ్రులతో కలిసి ఆ యువతిని బలవంతంగా గర్భవతిని చేశారు. ఈ దారుణమైన ఘటనపై ఖమ్మం రూరల్ మండలం పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు నమోదు అవ్వడంతో వెలుగులోకి వచ్చింది. బాధితులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం రూరల్ మండలంలోని కామంచికల్లు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత బొప్పి ప్రభాకర్ కుమారుడు బొప్పి సంజయ్ ఓ యువతితో గత కొంతకాలంగా ప్రేమయాణం నడిపిస్తున్నాడు. అంతేకాకుండా ఆ యువతీని పెళ్లి చేసుకుంటానని చెప్పి శారీరకంగా లొంగ తీసుకుని గర్భవతిని చేశాడు. ఈ విషయాన్ని సదరు యువతీ సంజయ్‌ని పెళ్లి చేసుకోవాలని గట్టిగా నిలదీసింది. దీంతో అతను తల్లిదండ్రులకు చెప్పడంతో వారు కూడా పెళ్లి చేస్తామని చెప్పారు. కానీ పెళ్లి జరగాలంటే గర్భిణీ ఉంటే కుదరదని, దాన్ని తీపించుకుంటే సాధ్యమవుతుందని తల్లిదండ్రుల ప్రోద్భలంతో నమ్మించాడు. వారి మాటలతో ఆ యువతి వారు ఇచ్చిన టాబ్లెట్లు వేసుకొని గర్భవిచ్ఛిత్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆర్యోగం సరిగ్గా లేకపోవడంతో తల్లిదండ్రులు ఏం జరిగిందని యువతీని గట్టిగా మందలించారు. కాగా జరిగిన విషయం మొత్తం వారికి ఆ యువతి చెప్పడంతో యువకుడి తండ్రి బొప్పి ప్రభాకర్‌ను తమ కూతురిని మీ కుమారుడు వివాహం చేసుకోవాలని కోరారు. మీ అమ్మాయితో మాకు ఎటువంటి సంబంధం లేదని బొప్పి ప్రభాకర్ బెదిరిస్తూ వారిపైనే దాడికి యత్నించాడు. దీంతో తాము మోసపోయామని గుర్తించి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

**- ప్రాణపాయ స్థితిలో యువతి -**

గర్భవిచ్ఛిత్తి చేసుకున్న యువతి ప్రస్తుతం ఓ ఆసుపత్రిలో ప్రాణపాయ స్థితిలో చికిత్స పొందుతుంది. వారి మాటలు నమ్మి వేసుకున్న టాబ్లెట్లు ఆ యువతి ప్రాణం మీదకి తీసుకువచ్చాయి. ఆ టాబ్లెట్లు వేసుకున్నప్పటి నుంచి బ్లీడింగ్ అవుతున్నప్పటికి తల్లిదండ్రులకు చెప్పకుండా అంతే ఓర్చుకుంది. ఈతతంగం పోలీస్‌స్టేషన్‌కు చేరి ఆసుపత్రికి వెళ్లిన యువతిని పరీక్షించిన వైద్యులే ఆశ్చర్యపోయారు.
మరో రోజు ఆలస్యం అయి ఉంటే ప్రాణాలే పోయి ఉండేవి అని చెప్పడం ఆ యువతిని పరిస్థితిని స్పష్టం చేస్తుంది. ఇంత దాష్టికానికి ఒడిగట్టిన వారిపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- యువకుడు, తల్లిదండ్రులు సోదరుడిపై కేసు నమోదు -**

తప్పు చేసిన కుమారుడికి బుద్ధి చెప్పి యువతికి న్యాయం చేయాల్సిన తల్లిదండ్రులు, అతని సోదరుడు వత్తాసు పలకడంతో వారిపై కూడా కేసు నమోదు అయింది. బొప్పి సంజయ్, బొప్పి ప్రభాకర్ తండ్రి, బొప్పిదేవమని తల్లి, బొప్పి అజయ్ సోదరుడు, 417,493,506,323 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. అత్యాచారానికి పాల్పడిన బొప్పి సంజయ్‌ని రిమాండ్‌కు తరలించడంతో పాటు కుటుంబ సభ్యులపై పోలీసులు విచారణ చేపట్టారు.

# జిల్లాలో పట్టభద్ర ఓటర్లు 40,106



**-పట్టభద్ర ఓటర్ల సంఖ్య 40,106( పురుష ఓటర్లు 22,590, మహిళా ఓటర్లు 17,516)**

**- జిల్లావ్యాప్తంగా 55 పోలింగ్ కేంద్రాలు.**

**- పాల్వంచలో అత్యధికంగా పట్టభద్ర ఓటర్లు 4664**

**- జిల్లాలో మహిళా ఓటర్ల కంటే పురుష ఓటర్లు 5,074మంది అధికం**

**కొత్తగూడెం కలెక్టరేట్, మే22 - ప్రభాతవార్త:**
ఈనెల 27న నిర్వహిస్తున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉపఎన్నిక ఓటర్ల తుది జాబితాను కలెక్టరేట్ బుధవారం విడుదల చేశారు. జిల్లావ్యాప్తంగా 23మండలాల పరిధిలో మొత్తం పట్టభద్ర ఓటర్ల సంఖ్య 40,106కాగా వీరిలో పురుష ఓటర్లు 22,590. మహిళలు 17,516 ఉన్నట్లు ప్రకటించారు. వీరు ఓటుహక్కును వినియోగి ంచు కోడానికి జిల్లావ్యాప్తంగా 55 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలో మొత్తం 28,103మంది పట్టభద్రుల నమోదు అయ్యారు. వీరిలో పురుషులు 15,738, మహిళా ఓటర్లు 12,365 ఉన్నారు. వీరికి 39పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. భద్రాచలం డివిజన్ పరిధిలో 12,003 మంది ఓటర్లలో పురుషులు 6852, మహిళలు 5151 ఉండగా 16 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉండగా, పట్టభద్రుల ఎన్నికల ఓటర్ల జాబితాలో మహిళా ఓటర్ల కంటే పురుష ఓటర్లు 5,074మంది అధికంగా నమోదయ్యారు. పట్టభద్రుల ఓటర్లలో మూడోవర్గం (ట్రాన్స్‌జెండర్స్)లో ఖమ్మం లో నలుగురు ఉండగా, జిల్లాలో ఒక్కరు కూడా నమోదు కాలేదు. జిల్లాలో అత్య ధికంగా పట్టభద్ర ఓటర్లు పాల్వంచలో 4664 నమోదు కావ డంతో 7 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కొత్తగూ డెం లో 4526 మంది ఓటర్లకు 6పోలింగ్ కేంద్రాలు, ఇల్లెందులో 4314మంది ఓటర్లకు 5 కేంద్రాలు, మణుగూరులో 3092మందికి 3 కేంద్రా లు, భద్రా చలంలో 2006మంది ఓటర్లకు 5పోలింగ్ కేంద్రాలున్నాయి. మండలాల వారిగా ఓటర్ల సంఖ్యను అనుసరించి పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కనిపిస్తుంది.

**మండలాల వారిగా పట్టభద్ర ఓటర్ల సంఖ్య**

| మండలం | పురుషులు | మహిళలు | మొత్తం |
|---|---|---|---|
| చర్ల | 647 | 475 | 1122 |
| దుమ్ముగూడెం | 574 | 436 | 1010 |
| భద్రాచలం | 1109 | 897 | 2006 |
| బూర్గంపాడు | 1168 | 910 | 2078 |
| అశ్వపురం | 729 | 540 | 1269 |
| మణుగూరు | 1718 | 1374 | 3092 |
| పినపాక | 535 | 293 | 828 |
| కరకగూడెం | 372 | 226 | 598 |
| ఆళ్లపల్లి | 133 | 106 | 239 |
| గుండాల | 287 | 160 | 447 |
| ఇల్లెందు | 2376 | 1938 | 4314 |
| టేకులపల్లి | 1249 | 782 | 2031 |
| లక్ష్మిదేవిపల్లి | 897 | 731 | 1628 |
| పాల్వంచ | 2505 | 2159 | 4664 |
| ములకలపల్లి | 485 | 323 | 808 |
| దుమ్మపేట | 959 | 693 | 1652 |
| అశ్వరావుపేట | 729 | 534 | 1263 |
| అన్నపురెడ్డిపల్లి | 454 | 185 | 639 |
| చంద్రుగొండ | 513 | 276 | 789 |
| చుంచుపల్లి | 1303 | 1240 | 2543 |
| కొత్తగూడెం | 2207 | 2319 | 4526 |
| సుజాతనగర్ | 722 | 428 | 1150 |
| జూలూరుపాడు | 919 | 491 | 1410 |



# నిరుపయోగంగా ఇళ్లు

**పంపిణీ చేస్తే మేలు**

**ధ్వంసమవుతున్న తలుపులు,కిటికీలు**

**కరకగూడెం,ప్రభాతవార్త:**
పేదలకు సొంతింటి కలను నెరవేర్చడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరకగూడెం మండలం రేగళ్ల వంచాయితీలోని మద్దెలగూడెంలో 2017లో 30 రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. 2021లో ఆ ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారు. అధికారులు పేదల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన జరిపారు. లబ్ధిదారుల ఎంపిక కూడా జరిగింది. ఇప్పుడో అప్పుడో పంపిణీ చేస్తారని ఆశపడ్డారు. సొంతింటి కల నెరవేరుతుందని అనుకున్నారు. కానీ అవి పంపిణీకి నోచుకో లేదు. నిరుపయోగంగానే ఉంటున్నాయి. వీటిని అర్హులకు అందించాలని కోరుతున్నారు...
బారాస ప్రభుత్వం 30 ఇళ్లు నిర్మించింది. ఇక్కో ఇంటికి రూ.6.50 లక్షల వ్యయంతో కట్టారు. విద్యుత్, రోడ్లు, తాగునీరు, మురుగుకాల్వలు. తధితర అంతర్గత పనులు పూర్తి చేయలేదు. దీంతో మండలంలోని రెండు పడక గదుల ఇళ్ల పరిస్థితి ఏమిటని ప్రజలకు సందిగ్ధం ఏర్పడింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎంపిక చేసిన వారికే ఇళ్లను కేటాఇస్తుందా లేక, కొత్తగా ఎంపిక చేస్తుందా అని రెండు పడక గదుల ఇళ్ల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనే విషయంలో ప్రజలు అయోమయంలో ఉన్నారు. ఖాళీగ ఉండడంతో ఇళ్లన్నీ శిధిలావస్థకు చేరిపోయాయి. తలుపులు, కిటికీలు ధ్వంసమవుతున్నాయి. ఆ ప్రాంతం పెద్దఅడవిని తలపిస్తోంది. ఆకతాయిలకు అడ్డాగా మారిపోయింది. పైన పటారం లోనలొటారం అన్న చందంగా ఇళ్ల పరిస్థితి మారిపోయి అట్టహాసంగా కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఇళ్లుకు సరైన నిర్వాహణ లేక, లబ్దిదారులకు కేటాయించక...అటు రక్షణ కల్పించలేక ఇళ్లన్నీ ఆకతాయిల చేతిలో ధ్వంసమవుతున్నాయని, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పలు రాజకీయ పార్టీలు మండి పడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఇళ్లను తమకు అప్పగించాలని లబ్ధిదారులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బిజెపి, మిత్రపక్షాలను ఓడించాలి

**పినపాక, మే 23, ప్రభాతవార్త**



బిజెపి, మిత్ర పక్షాలను ఓడించి దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఇ.బయ్యారంలో గురువారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మత సామరస్యాన్ని, లౌకిక వాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం బిజెపి అహంకార బిఆర్ఎస్‌ని ఓడించడం కోసం ఇండియా కూటమికి మద్దతు ఇచ్చినట్టు తెలిపారు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించేలా పట్టభద్రులు ఓటు వేయాలన్నారు. అనంతరం పిట్టతోగు వలస ఆదివాసీ గ్రామంలో పర్యటించి గిరిజనుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మడివి రమేష్, దుబ్బ గోవర్ధన్ పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు వికలాంగ పట్టభద్రుల మద్దతు

## వికలాంగు సంక్షేమ శాఖ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య



**ఖమ్మం,మే 23,ప్రభాతవార్త:**

సంక్షేమశాఖ, కార్పొరేషన్‌ని ఏర్పాటు చేయడము కాకుండా విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ ఇచ్చి వికలాంగులను ఆదుకున్న కాంగ్రెస్ పార్టీని ఎన్నటికి మర్చిపోమని పట్టభద్రుల ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నకు వికలాంగ పట్టభద్రుల సంపూర్ణ మద్దతు ఉంటుందని వికలాంగుల సంక్షేమ శాఖ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ,కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఆర్థిక సహకారం, హక్కులు, సంరక్షణ జీవన భద్రత,మెరుగైన విద్య, వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించి ఉద్యోగాలు పొందేలా ఇలా ఎన్నో చట్టాలను కాంగ్రెస్ పార్టీ చేసిందని అన్నారు. ఖమ్మం ప్రకాష్‌నగర్‌లోని కమ్యూనిటీ హాల్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి కుంచం ఉప్పలయ్య అధ్యక్షతన గురువారం జిల్లా వికలాంగ పట్టభద్రుల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8వేల 200 పైచిలుకు వికలాంగ పట్టభద్రుల ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న వికలాంగులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం అన్ని వేళలా అండగా ఉంటాం అని తీన్మార్ మల్లన్న నీ మొదటి ప్రాధాన్యత ఓటుతోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో కోట్ల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్రం ఏర్పడగానే మొదటి ఆరోగ్యం వికలాంగ సోదరికే ఇచ్చారని ఖమ్మం జిల్లా పట్టభద్రులు ఏకమై తీన్మార్ మల్లన్నని గెలిపించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడిన 100రోజుల్లోనే వికలాంగుల సంక్షేమం చూసుకోవడానికి కార్పొరేషన్ చైర్మన్‌గా వీరయ్యని నియమించిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర అధ్యక్షులుగా చైతన్యను జిల్లా మహిళా అధ్యక్షురాలుగా జంగిపల్లి ఉప్పలమ్మను, ఉపాధ్యక్షురాలిగా సుకన్యను, వైరా మండలం అధ్యక్షురాలుగా సుజాతను, ముదిగొండ మండలం ఉపాధ్యక్షుడు ఉపేందర్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొర్రి దయానంద్, నూకపోగు కోటి, ఈడబోయిన సురేష్, చెరుపల్లి శ్రీను తదితర దివ్యంగ మిత్రులు పాల్గొన్నారు.

# దద్దరిల్లుతున్న దండకారణ్యం

## -అబూజ్‌మడ్‌లో ఎదురుకాల్పులు

## -ఏడుగురు మావోయిస్టులు మృతి

**చర్ల, ప్రభాతవార్త :**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దండకారణ్యం వరుస ఎన్‌కౌంటర్‌లతో దద్దరిల్లుతోంది. నక్సల్స్‌తో శాంతి చర్చలకు తాము సిద్ధమే అని ప్రకటించిన ఛత్తీస్‌ఘడ్ హోం శాఖ మంత్రి విజయ్‌శర్మ ప్రకటించిన కొద్ది గంటల్లోనే కాల్పులు చోటు చేసుకోవడం గమనార్హం. మావోయిస్టుల కంచుకోట అయిన అబూజ్‌మడ్‌లో మావోయిస్టులు పెద్ద ఎత్తున సమావేశం అయ్యారని తెలుసుకున్న పోలీసు అధికారులు ఉమ్మడి ఆపరేషన్ చేపట్టింది. నారాయణపూర్, బీజాపూర్, దంతెవాడ జిల్లాలోని సరిహద్దులో అబుజ్‌మద్ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న దాంతో సుమారు 1000 మంది వరకు డీఆర్‌జీ, కోబ్రా, ఎస్‌టీఎఫ్ భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. రేకవాయ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఇరువురి మధ్య కొన్ని గంటల పాటు జరిగిన కాల్పుల అనంతరం ఏడు మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆటోమెటిక్ ఆయుధాలతో పాటు పెద్ద సంఖ్యలో మావోయిస్టుల వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో నారాయణపూర్, దంతెవాడ, సుక్మా జిల్లాల పోలీసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## కార్యాలయాన్ని ప్రారంభించిన ఐజేయు నేత రాంనారాయణ

## సభల నిర్వహణ గొప్పగా ఉండాలని పిలుపు



**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మూడవ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మంలో మహాసభలకు సంబంధించిన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడే ఏకైక సంఘం టియుడబ్ల్యూజే ఐజేయు అని ఆయన పేర్కొన్నారు. గొప్ప పోరాట చారిత్రక నేపథ్యం కలిగిన ఐజేయు రాష్ట్ర మహాసభలు ఖమ్మం జిల్లాలో జూన్ 19, 20 తేదిల్లో జరుగుతున్నాయని ఆసభలను కనివిని ఎరుగని రీతిలో గొప్పగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. అట్టహాసంగా జరిగే ఈ మహాసభలకు ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డితో పాటు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నగునూరి శేఖర్, విరాహత్ అలీ, రాష్ట్ర నలుమూలల నుంచి అనేక మంది సంఘ నాయకులు హాజరవుతారని అన్నారు. ఖమ్మంలో జరిగే ఈ మహాసభల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాలశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ గిడ్డంగులు సహాకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మహాసభలకు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర స్థాయిలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేతతో పాటుగా విపక్ష పార్టీల నేతలు, పలువురు ప్రజా ప్రతినిధులను ఈ మహాసభలకు ఆహ్వానించునున్నట్లు రాంనారాయణ పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి దాదాపు 300 మందికి పైగా ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతారన్నారు. మహాసభలకు ఖమ్మం జిల్లా అతిథ్యం ఇస్తున్నందున నిర్వహణ గొప్పగా ఉండాలని, ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా ఘనంగా ఏర్పాట్లు జరగాలని ఆయన సంఘ నాయకులకు సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు మాటేటి వేణుగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్రనాయకులు ఖదీర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, జిల్లా నాయకులు నలజాల వెంకటరావు, నగర అధ్యక్ష కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె.మెహీద్దిన్, నాయకులు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



# భారతీయ జనతా పార్టీకి మొదటి ఓటు వేసి గెలిపించాలి

## ఖమ్మం అసెంబ్లీ ఎమ్మెల్సీ ఇంచార్జి పెద్దోళ్ల గంగారెడ్డి

**కార్పొరేషన్, మే23, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపుకై గత రెండు మూడు రోజుల నుండి ప్రచారం చేయడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు 53వ డివిజన్‌కి ముఖ్య అతిథిగా ఖమ్మం ఆసెంబ్లీ ఎమ్మెల్సీ ఇంచార్జి పెద్దోళ్ల గంగారెడ్డి, ఎమ్మెల్సీ బూత్ నెంబర్లు 324,323,317,316కి సంబంధించిన దాదాపు 1500 మంది ఓటర్లను మొదటి రౌండు కలిసిన ఎకనాలజీమెంటు వారి చేతికి ఆయా బూత్ ఇంచార్జిలు అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధి గంగారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభివృద్ధిని చూసి పట్టభద్రులు అందరూ కూడా భారతీయ జనతా పార్టీకి మొదటి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పెద్దోళ్ల గంగిరెడ్డికి ఖమ్మం ఆసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్యకి ఖమ్మం జిల్లా బిజేపి ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్‌కి బిజేపి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ సిఐ 317 బూతు ఇంచార్జికు జిల్లా బిజేపి అధికార ప్రతినిధి వెంకటనారాయణ యాదవ్, జిల్లెళ్ల నాగరాజు, తొడుపునూరి రవీందర్ సన్మానం చేసి అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర, ఉమేష్, ఆశోక్, నరేష్,సురేష్, లలిత తదితరులు ఉన్నారు.

# ఆనందలహరి కరపత్రం ఆవిష్కరించిన కురువెల్ల ప్రవీణ్‌కుమార్

**ఖమ్మంకల్చరల్, మే 23, ప్రభాతవార్త:**



మొగిలి ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 27న సోమవారం సాయంత్రం 6గంటలకు స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో సమ్మర్ స్పెషల్‌గా ఆనందలహరి అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వహకులు ప్రముఖ భక్తి పాటల గాయకుడు నాగసాయి తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వినోదభరిత సాంస్కృతిక కార్యక్రమం లైవ్ ఆరేస్ట్రాతో నృత్య గాన,హాస్య ప్రదర్శన ప్రముఖ కళాకారుల చేత నిర్వహిస్తున్నట్లు అవదూతేంద్ర మణికంఠ భజన బృంద కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కమెడియన్ మొగలి గుణకర్ పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని మిత్ర గ్రూప్ ఆప్ చైర్మన్ కురివెళ్ల ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కురువెళ్ల ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విభిన్నమైన కళారూపాలను ఖమ్మానికి పరిచయం చేస్తూ ప్రేక్షకులను ఆనందింపచేస్తున్న మొగిలి గుణకర్, నాగసాయికి అభినందనలు తెలుపుతూ చక్కని వినోదభరితమైన కార్యక్రమానికి ప్రేక్షక మహాశయులు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.




# సమిష్టి కృషితో అధిక ఉత్పత్తి సాధించాలి

**-లక్ష్య సాధనకు శ్రామిక శక్తితోపాటు యాంత్రిక శక్తి అవసరం**

**-మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 23 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో 2024-25 సంవత్సరానికి నిర్దేశించిన వార్షిక లక్ష్యం 126.5లక్షల టన్నుల టార్గెట్ పక్కా ప్రణాళికతో సాధించాలని, సమిష్టి కృషితో ఏరియాలో అధిక ఉత్పత్తికి పాటుపడాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్,(పా) ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ (పిపి) జి.వెంకటేశ్వరరెడ్డిలు అన్నారు. మణుగూరు ఏరియాలో గురువారం వారు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత పీకేఓసీ-4, మణుగూరు ఓసీలను సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ, యంత్రాల పనితీరు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మణుగూరు ఏరియాలో పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించేందుకు శ్రామిక శక్తితోపాటు యాంత్రిక



శక్తి కూడా ఎంతో అవసరం అన్నారు. యంత్రాల పనిగంటలను పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలన్నారు. వర్షాల వలన ఏరియా ఓపెన్‌కాస్టుల్లో నీరు చేరి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడ కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని ఓపెన్‌కాస్టుల వద్ద వర్షపు నీటిని బయటకు పంపేందుకు సరిపడ మోటర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్, పీవో లక్ష్మీపతిగౌడ్, ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్, ఏజీఎం నర్సిరెడ్డి, ఆయా గనుల అధికారులు వీరభద్రుడు, సురేష్, రాజేశ్వరరావు, సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం తహసీల్దార్ కార్యాలయాన్ని భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు గురువారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు.పలు రికార్డులు, కంప్యూటర్లో భూముల వివరాలను పరిశీలించారు. మండలంలోని రెవిన్యూ సమస్యలపై తహసీల్దార్ కె నాగప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు.

## మొక్కలు నాటారు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 23:*



మణుగూరు ఏరియా పీవీ కాలనీ రైల్వే గేట్ వద్ద గురువారం బుద్ధపూర్ణిమ సందర్భంగా సింగరేణి రైల్వే కాంట్రాక్టు కార్మికులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్, నరేష్, గురుమూర్తి, నాగేశ్వరరావు, రాజుపల్లి, శివరావు, సాయికుమార్, వినయ్‌కుమార్, రవికుమార్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

*అశ్వాపురం,మే23,ప్రభాతవార్త.*



టాటా మ్యాజిక్ పాసెంజర్ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 10క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని గురువారం పోలీసులు పట్టుకున్నారు.సీఐ జి అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మణుగూరుకు చెందిన నర్సింహారావు అనేవ్యక్తి రేషన్ బియ్యాన్ని మణుగూరు నుండి భద్రాచలంవైపు తరలిస్తుండగా వాహన తనిఖీల్లో భాగంగా పట్టుబడింది.పోలీసులు ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఉరుములు మెరుపులు గాలిదుమారంతో కూడిన వర్షం

*అశ్వాపురం,మే23,ప్రభాతవార్త.*



మండలంలో గురువారం సాయంత్రం భారీ శబ్దాలతో ఉరుములు మెరుపులకు తోడు గాలిదుమారంతో కూడిన వర్షం పడింది.దీంతో అశ్వాపురం మొండికుంట సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు గంటన్నర పాటు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.సాయంత్రం వరకు భానుడి ప్రతాపానికి ఉక్కిరి బిక్కిరైన ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది.రబీ ధాన్యం పూర్తిగా ఎగుమతులు కావడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రశ్నించే గొంతును గెలిపించాలి

**-పినపాక మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 23:*



పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతును గెలిపించాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు కోరారు. ఆయన గురువారం మణుగూరు మండలంలోని సమితిసింగారం గ్రామ పంచాయతీ పరిధిలో అశోక్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్ గ్రామల్లో పట్ట భద్రులను కలిసి ఈనెల 27న జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టు భద్రల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ విలువైన మొదటి ప్రాధాన్యత ఓటును(1) బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి వేయాలని కోరారు. మండలంతో పాటు మణుగూరు మున్సిపాటిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పట్ట భద్రులను కలిసి పట్టు భద్రల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు,మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు,పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఆర్. వెంకటరెడ్డి, పప్పుల ప్రసాద్, బేతమల్ల సుందర్, వేర్పుల సురేష్, సతీష్, తుంగల చంద్రకళ, రమణ, ప్రసాద్, రంజిత్, లక్ష్మయ్య, వై. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో మణుగూరు విద్యార్థుల ప్రతిభ

*మణుగూరు, ప్రభాతవార్త, మే 23:*



అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో మణుగూరు కరాటే విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఇటీవల గోవాలోని మడ్ గావ్‌లో మనోహర్ పారికర్ ఇండో ర్ స్టేడియంలో కరాటే పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో మణుగూరుకు చెందిన కరాటే విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించినట్లు సీనియర్ లేడి కరాటే మాస్టర్ కాశిమల్ల పద్మ గురువారం తెలిపారు. బ్లాక్ బెల్ట్ విభాగంలో యామిని, బ్రౌన్ బెల్ట్ విభాగంలో మిథులశ్రీ, రిషిక, ఎల్లో బెల్ట్ విభాగంలో నిఖిలేష్, జ్ఞానేష్, రక్షిత్‌లు బంగారు, వెండి పతకాలు సాధించారు. అదే విధంగా ఆరెంజ్ బెల్ట్ విభాగంలో వెండి పతకాలు, బ్లాక్ బెల్ట్ బాలుర విభాగంలో విగ్నేష్ బంగారు పతకాలు, సీనియర్ బ్లాక్ బెల్ట్ బాలికల విభాగంలో పద్మ గోల్డ్ పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో కరాటే లెజెండ్ సుమన్ తల్వార్‌తో పాటు శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ కరాటే గ్రాండ్ మాస్టర్లు పాల్గొని విద్యార్థులను అభినందించినట్లు పద్మ తెలిపారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయంకోసం ఇంటింటి ప్రచారం

*బయ్యారం,మే23,ప్రభాతవార్త*

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గణేష్ మాట్లాడుతూ మండలంలో 1253మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని ఎమ్మెల్సీ అభ్యర్థి సమాజ సేవ కోసం పార్టీలో చేరారని ఉన్నత విద్యావంతుడని మన మధ్యనే ఉండే అరుదైన నాయకులు చట్టసభల్లో ప్రవేశించినట్లైతే లక్షల మంది నిరుద్యోగుల గళమై గర్జిస్తాడన్నారు. పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, యాకయ్య, నవీన్, ఉదయ్, లెనిన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపునకు ఇంటింటి ప్రచారం

*బయ్యారం,మే23,ప్రభాతవార్త*

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకై గురువారం మండలపార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లన్న నిరంతరం నిరుద్యోగుల పక్షాన పోరాడే నాయకుడన్నారు. అతన్ని చట్టసభల్లోకి పంపిస్తే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు కంబాల ముసలయ్య, పాక్స్ ఛైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, సుమన్, సంపత్, నర్సయ్య, శ్రీను, మీరాసాబ్, ఉపేందర్, జానీ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సిపియం మద్దతు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే23,ప్రభాతవార్త*

ఈ నెల 27న జరుగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సిపియం పార్టీ మద్దతు ప్రకటించినట్లు సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకై కృషిచేస్తామన్నారు. మల్లన్న ద్వారా నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో ఆకుల రాజు, గునిగంటి రాజన్న, అలువాల వీరయ్య, సీతారాం, రాజమౌళి, రామ్మూర్తి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి...

కామేపల్లి, మే 23 ప్రభాతవార్త :
ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పట్టభద్రులను కలిసి విజ్ఞప్తి చేశారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు.ముచ్చర్ల, బాసిత నగర్ గ్రామాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... కష్టకాలంలో సామాన్య ప్రజలను,విద్యార్థులను అన్ని విధాలా ఆదుకున్న నిజమైన ప్రజా సేవకుడు తీన్మార్ మల్లన్న మాత్రమే అని అన్నారు.తనకున్న యావదాస్తిని సైతం ప్రభుత్వానికి రాసిచ్చిన ఏకైక మొనగాడు మల్లన్న మాత్రమేనన్నారు.నిరుద్యోగులకు ప్రభుత్వ పరంగా ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పని చేసే నాయకుడని పేర్కొన్నారు.సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే పట్ట భద్రులైన విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే పట్ట భద్రులందరూ తీన్మార్ మల్లన్నకు



ఒకటో ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.అనంతరం బాసిత్‌నగర్‌లో బానోతు అశోక్‌కుమార్ కిడ్నీల వ్యాధితో బాధపడుతున్న అందున ఎమ్మెల్యే కోరం కనకయ్య, మండల కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సునీత్ రాందాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, జి.గబురు నాయక్, సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, ధనియాకుల హన్మంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, షేక్ ఫత్తే మహమ్మద్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వరికొళ్ళు సైదులు, బానోత్ నర్సింహానాయక్, ధారావత్ బాలు, దొడ్డ వేణు, ఇమ్మడి రామనాథం, జాజిరి రాము, ఇట్టా శ్రీను, సిరిపురపు రవి, నల్లమోతు వెంకట నర్సయ్య, జక్కంపూడి శ్రీను, కృష్ణ, అంబడిపూడి సత్యం, గాదె రాంబాబు, కోలా వెంకటేశ్వర్లు, గాడిపల్లి రవి, గాడిపల్లి నర్సయ్య, చారి, బోరిగొర్ల సురేష్, బాబు నాయక్ ఎమ్మెల్సీ ఓటర్లు పాల్గొన్నారు.

# కొమ్మినేపల్లి పంచాయితీలో సాగునీటి వనరుల అభివృద్ధి

**680 మంది కూలీలతో పూడికతీత పనులు**

**పనులను పరిశీలించిన అధికారులు**

**ఒకే ఒక్కడు పాత్రను పోషిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ మాన్‌సింగ్**

కామేపల్లి, మే 23 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయితీలో సాగునీటి వనరులు అభివృద్ధి చెందుతున్నాయి.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పంచాయితీ పరిధిలోని కృష్ణరాయి చెరువు, లచ్చయ్యకుంటలో పూడికతీత పనులను



నిర్వహణ, కూలీల భాగస్వామ్యం, మస్టర్ పర్యవేక్షణ, నర్సరీని కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మండు వేసవి కాలం దృష్ట్యా పని ప్రదేశంలో కూలీలకు టెంట్లు, త్రాగునీరు,



నిర్వహిస్తున్నారు.680 మంది కూలీలు పూడికతీత పనులలో పాల్గొంటున్నారు.అట్టి పనులను ఇటీవల పీడీ సన్యాసయ్య, ఏపీడీ వెంకటపతిరాజు, ఎంపీడీవో జి.రవీందర్, కో ఆర్డినేటర్ గాల్లయ్య, ఏపీవో అద్దంకి శ్రీ రాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు పరిశీలించారు.పనుల వైద్యం, ఓఆర్ఎస్ వంటి సదుపాయాలను ఫీల్డ్ అసిస్టెంట్ ధారావత్ మాన్‌సింగ్, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్, పంచాయితీ కార్యదర్శి జి.నెహ్రూ కల్పిస్తున్నారు.అబ్బాస్‌పురం, కొండాయిగూడెం, కొమ్మినేపల్లి కూలీలు పూడికతీత పనులు నిర్వహిస్తున్నారు.అయితే మండలంలోని అతిపెద్ద పంచాయితీ అయిన కొమ్మినేపల్లిలో మేట్లను నియమించకపోవడంతో భారం అంతా ఫీల్డ్ అసిస్టెంట్ మాన్‌సింగ్ పైనే పడుతుంది.దీంతో అతను తప్పని పరిస్థితులలో ఒకే ఒక్కడు పాత్రను పోషిస్తున్నారు.మాస్టర్, మొబైల్ అటెండెన్స్ తదితర పనులను స్వయంగా ఆయనే నిర్వహిస్తున్నారు.ఈ విషయాన్ని సంబంధిత అధికారులు పరిశీలించి తక్షణమే నిబంధనల మేరకు అవసరమైన మేట్లను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కూలీలు, పేదలు, గ్రామస్తులు కోరుతున్నారు.మేట్లను నియమిస్తే పనుల నిర్వహణలో మరింత పురోగతి ఉంటుందని పేర్కొన్నారు.ఏది ఏమైనా ఈజీఎస్ పథకంతో సాగునీటి వనరులు అభివృద్ధి చెందుతున్నాయి.అందుబాటులో కూలీలకు చేతి నిండా వేసవిలో పని లభిస్తుంది.తద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. పథకం అమలు, పనుల నిర్వహణ, కూలీలకు ఉపాధి అవకాశాల కల్పనలో ఫీల్డ్ అసిస్టెంట్ మాన్‌సింగ్ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు.దీంతో జిల్లా, మండల అధికారులు కూడా సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

## రెండు దశాబ్దాలుగా భక్తులకు సేవలందిస్తున్నాం

మఠంపల్లి మే 23 ప్రభాతవార్త
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మినరసింహస్వామివారి తిరు కళ్యాణోత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు ప్రతి ఏటా ఎన్‌సిఎల్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని పరిశ్రమ ప్రెసిడెంట్ చక్రధర్ అన్నారు. గురువారం మట్టపల్లిలో వైద్య శిబిరాన్ని సందర్శించి అనంతర విలేకరులతో మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పరిశ్రమ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా బిపి, షుగర్, రక్త పరీక్షలతోపాటు వివిధ రకాల జనరల్ పరీక్షలు నిర్వహించి రూ.40 వేల విలువ చేసే మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వైద్య శిబిరాన్ని బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ రఘువర్మ ప్రారంభించగా బ్లూ క్రాస్ లేబొరేటరీస్, రెడ్ క్రాస్ సొసైటి సహకారంతో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిజిఎం సతీష్‌కుమార్, మేనేజర్ దస్తగిరిరెడ్డి, వైద్యాధికారి శ్రీహరిరావు, పరిశ్రమ ప్రతినిధులు ఉన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి : ఇఫ్టూ



ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త23:
సింగరేణిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు శ్రమదోపిడికి గురైతున్నట్లు ఇఫ్టూ అనుబంధ రాష్ట్ర అధ్యక్షుడు యాకుబ్‌షావలి ప్రభుత్వాన్నిసింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.గురువారం జేకే సివిల్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ,కార్మికులతో 12 గంటల పని చేయించుకొని కేవలం 8 గంటలకు మాత్రమే పిఎఫ్ వర్తింప చేస్తున్నరన్నారు.జీతం చీట్లిలు ఇవ్వటంలే లేదని,కనీసవేతనంఅమలు చేయటం లేదని,పర్మినేట్ ఎంప్లాయిస్‌కి వర్తించే అన్ని రకాల సదుపాయలను వర్తింప చేయాలని,కంట్ర్యూబుషన్ ఫించన్ విధానం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.రఘు, మల్లికా,ఎల్లమ్మ, ప్రణయ్,రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణం పై అవగాహన అవసరం



ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త23:
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగ ఇల్లందు ఏరియా జీఎం కార్యాలయంలో తెలంగాణ స్టేట్ పొల్యుషన్ కంట్రోల్ బోర్డు ఆదేశం మేరకు ప్రకృతి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ జీఎం జాన్ ఆనంద్ మాట్లాడుతూ,భూగ్రహన్ని రక్షించేందుకు వినాశకరమైన వస్తువులను వినియోగించవద్దన్నారు.ఇప్పటికే హిమాలయాలు కరిగిపోతున్నాయని,నదులు ఎండిపోతున్నాయని దీని మూలన ప్రపంచం మునిగిపోయ్యే ప్రమాదంఉందన్నారు.ఈ కార్యక్రమంలో మల్లారపు మల్లయ్య,నరసింహరాజు,బాలాజీ,ధనుంజయ్ పాల్గొన్నారు

### రాకేష్‌రెడ్డిని గెలిపించండి :మాజీ ఎమ్మెల్యే



ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త23:
బిఆర్ఎస్ పార్టీ తరుపు పోటీ చేస్తున్న ఏనుగల రాకేష్ రెడ్డిని గ్రాడ్యుయోట్ ఓటర్లు గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ అభ్యర్థించారు.ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలం చెందిందన్నారు.నిరుద్యోగులను మోసం చేసిందని ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కుడా ఇవ్వలేదన్నారు.బిజేపితో కుమ్మక్కైన సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందన్నారు.బిజేపి,కాంగ్రెస్ ఒక్కటే అన్నారు.దీని దృష్టి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దిండిగాలరాజేందర్,రంగనాథ్, నబి,రాజేష్,హరికృష్ణ, నిఖిల్,శ్రీను ,రవికాంత్,రవి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు,

## మరుగుదొడ్లుకు దరఖాస్తు చేసుకోండి

*దమ్మపేట, మే 23 ప్రభాతవార్త:*

దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో గృహ యజమానులు మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు కావల్సిన వారు దరఖాస్తు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల కోసం స్థానిక పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఇందుకోసం ఉపాధి హామీ పథకం కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, దరఖాస్తు దారుని ఫొటో, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ఈనెల 27వ తేదీ లోపు దరఖాస్తు ఇవ్వాలని పేర్కొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదగాని కిరణ్ గౌడ్, గజం వంశీ పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు



*ప్రభాతవార్త- బాలసముద్రం:*

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్న అభివృద్ధిని చూసి, ప్రజల ఆదరణను చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ ధర్నాలకు దిగజారుతున్నారని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన ఎంజిఎం ఆసుపత్రి వద్దకు చేరుకొని పలు సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో పేరుకుపోయిన సమస్యలు ఇప్పుడు అభివృద్ధికి ఆటంకాలుగా నిలుస్తున్నాయన్నారు. ఎంజిఎం ఆసుపత్రిలో విద్యుత్ అంతరాయానికి ప్రధాన కారణం అప్పటి బిఆర్ఎస్ నాయకుల అసమర్థతే అన్నారు. ఆసుపత్రిలో కరెంటు నిలిచినా జనరేటర్ల సహాయంతో ఆసుపత్రి సేవలు కొనసాగాయని అయినప్పటికి కావాలనే తప్పుడు ప్రచారాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్నట్లు నటించడం హాస్యస్పదమన్నారు. ఉన్న ఎంజిఎం ఆసుపత్రిని పట్టించుకోని మీరు కమీషన్ల కోసం వరంగల్ నగరంలో ప్రఖ్యాతి గాంచిన సెంట్రల్ జైలును కూలగొట్టి వాటి పత్రాలను మహారాష్ట్రలో తాకట్టు పెట్టి వేల కోట్ల రూపాయలు దండుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో మామ మాటలతో ప్రజలను మోసం చేస్తూ ఎన్నికల్లో లబ్ధి చేకూరడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం దొంగనాటకాలు ఆడుతున్నారన్నారు. మీరు గత పదేళ్లలో చేసిన హామీలను ఎలా నేరవేర్చారో, ఏం అభివృద్ధి చేసారో ప్రజలకు తెలియదా? తెలియనిది మిమ్ములను గద్దె దింపారా అన్నారు. ప్రజలు విజ్ఞులు వారికి తెలుసు అని అన్నారు. ఎంజిఎం రిటైర్మెంట్ ప్రొఫేసర్లు తప్ప రిక్రూమెంట్ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, రాములు, మామిండ్ల రాజు, చీకటి శారద, ఆననాద్, జిల్లా ఓబిసి డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం, మాజీ కార్పొరేటర్లు పుప్పాల ప్రభాకర్, వీరగంటి రవీందర్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, మహ్మద్ సమాద, గన్నారపు సంగీతకుమార్, గొల్కొండ సాంబయ్య, డాక్టర్ శ్రవణ్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్‌పై వేసిన విజిలెన్స్ కమిటీ నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అద్యక్షులు కార్యదర్శి మణికంఠరెడ్డి పుట్ట లక్ష్మణ్ అన్నారు. హన్మకొండ జిల్లా సమితి జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్ ఆధ్వర్యంలో గురువారం నాడు సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మణికంఠరెడ్డి పుట్టలక్ష్మణ్ మాట్లాడుతూ ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల అభ్యర్థిగా పోటి చేస్తున్న తీన్మార్ మల్లన్నకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శి మణకంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయకార్యదర్శి ఇటికాల రామకృష్ణ, యూనివర్సిటీల బాధ్యులు రెహమాన్, హన్మకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు బాషబోయిన సంతోష్, శరత్, నాయకులు కసరబోయిన రవితేజ, వేల్పుల చరణ్, సీపతివినయ్, వెంకట్, నర్సింహా, సన్నీ, అంబరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మండల వ్యవసాయ శాఖ విజ్ఞప్తి

*అశ్వారావుపేట రూరల్, మే 23 ప్రభాతవార్త:*

మండల రైతు సోదరులకు వ్యవసాయ శాఖ మండల అధికారి నవీన్ గురువారం ఓ ప్రకటనలో సబ్సిడీ విత్తనాలపై విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్ మొదలైనందున భూసార పెంపునకు రైతు సోదరులకు పచ్చి రొట్ట ఎరువులు అయిన జీలుగు, జనుము విత్తనాలను సబ్సిడీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. కావున రైతు సోదరులు తమ భూమికి సంబంధించిన పట్టా దార్ పాస్ పుస్తకాల జిరాక్స్‌లను ఎఇఓఉ ఇచ్చి విత్తనాలను పొందవలెనని తెలిపారు. జీలుగు విత్తనాలు 30 కేజీల బస్తా రూ.1116లు, జనుములు 40కేజీల బస్తా రూ.1448లకు అందజేయడం జరుగుతుందని అన్నారు. మండలంలోని నారాయణపురం ప్రాథమిక సహకార పరపతి సంఘంలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

## గాల్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ తీర్మానం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేటలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం గురువారం మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఇటీవల చల్లూరు గ్రామానికి చెందిన మదర్ డైరీ డైరెక్టర్ ఆర్కాల రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి, పార్టీ అధికారం పోగానే అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్న విషయం అందరికీ సోషల్ మీడియా ద్వారా వైరల్ అయిన విషయాన్ని మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ చర్చించి గాల్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ముక్తకంఠంతో ఏకభవించి తీర్మానం చేశారు. ఇట్టి తీర్మానాన్ని అధ్యక్షులు రామ్ రెడ్డి ద్వారా అధిష్టానానికి పంపించారు. తక్షణమే అధిష్టానం పార్టీ నుండి గాల్ రెడ్డిని సస్పెండ్ చేయాలని, రాజాపేట మండల బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరూ ఫోన్ ద్వారా మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డికి తెలియజేశారు.

## రాజాపేటలో తీన్మార్ మల్లన్న టీం ప్రచారం

*రాజాపేట ప్రభాతవార్త:*

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటేయాలని కోరుతూ పట్టభద్రులైన ఓటర్లను కోరారు. రాజాపేటలో ప్రత్యేక కరపత్రాన్ని ఓటర్లకు తీన్మార్ మల్లన్న టీం బృందం, పట్టణ కాంగ్రెస్ నాయకులు అందజేసి ఓటు వేయాలని కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటును తీన్మార్ మల్లన్నకు వేయాలని గౌతయ లక్ష్మణ్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికలకు ముందే తన ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చిన తీన్మార్ మల్లన్న వ్యక్తిత్వం ఏమిటో ప్రజలకు అర్థమైందన్నారు. నిస్వార్థ సేవ కోసం తీన్మార్ మల్లన్న వస్తున్నట్లు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్ తెలిపారు. తీన్మార్ మల్లన్నకు రాజాపేట మండలంలో అత్యధిక ఓట్లు వేయాలని, గెలుపులో భాగస్వామ్యం కావాలని గౌటె లక్ష్మణ్ కోరారు. ఈ కార్యక్రమంలో గౌటే లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు జెల్ల బిక్షపతి గౌడ్, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, మేడిశెట్టి సురేష్, నర్సటి కనకయ్య, రంగా నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన డీఈవో

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం మల్కాపురం, తుర్కపల్లి, దత్తాయిపల్లి, ములకలపల్లి, రాంపూర్ తండాలోని కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను గురువారం జిల్లా విద్యాధికారి నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పనులను పూర్తి చేసి మండల అభివృద్ధి అధికారి ద్వారా డీఈఓ కార్యాలయానికి పంపించవలసిందిగా ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం ఏపీసీ చైర్మన్‌లతో సిబ్బందితో చర్చించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను ఏ రోజుకు ఆరోజు ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షిస్తూ పనుల్లో నాణ్యత వేగవంతం చేయాల్సిందిగా కోరారు. జూన్ 11 వరకు పనులు పూర్తి చేయాని ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోడల్ అధికారులు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలను సందర్శించి ప్రగతిపై ప్రధానోపాధ్యాయులకు, అనుసంధానం చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతం చేయాలని కోరారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న ఉచిత ఏకరూప దుస్తుల కేంద్రాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఏకరూప దస్తులను జూన్ 6వ తేదీ వరకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేయాల్సిందిగా ఎంపీఓ యాదగిరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జంగిటి కృష్ణ, తుర్కపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, సిఆర్పిలు, పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## సమ్మక్క-సారలమ్మని దర్శించుకున్న మెచ్చా



*దమ్మపేట, మే 23 ప్రభాతవార్త:*

శ్రీ సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు దర్శించుకొని పూజలు చేశారు. దమ్మపేట మండల పరిధిలోని గురవాయిగూడెం గ్రామంలో శ్రీసమ్మక్క-సారలమ్మల తిరునాళ్ళ మహోత్సవం ఘనంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో అమ్మవార్లను దర్శించుకున్న మెచ్చా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తాటి పోతురాజు, ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, దారా యుగంధర్, అబ్దుల్‌జిన్నా, పాకనాటి శ్రీను, గాజుబోయిన ఏసు, యార్లగడ్డ శ్రీను, మల్లేష్, రాజు, నాగు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, మే 23 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలంలో అనారగ్యంతో ఆధపడుతున్న పలువురిని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం పరామర్శించారు. మండల పరిధిలోని కొడిశలగూడెం గ్రామానికి చెందిన కోరం సూర్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఇంటికి వెళ్ళి పరామర్శించిన జారె ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం సహకరిస్తానని తెలిపారు. అదే విధంగా అదే గ్రామానికి చెందిన కోంద్రు రాంబాబు రెండు కాళ్ళకు ఇన్‌ఫెక్షన్ రావడంతో సర్జరీ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. కాగా ఆయనను పరామర్శించిన జారె ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని వెంకటగిరి లక్ష్మీనరసింహ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు వేదమంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, యాదగిరి, దేవాలయ పురోహితుడు రమాకాంత్ శర్మ, మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, కర్రే రాజ్ కుమార్, డాక్టర్ రవి, వాసుదేవ రెడ్డి, కల్లూరి వెంకట నరసింహారెడ్డి, కల్లూరి చిన్న నరసింహారెడ్డి, గణేష్ రెడ్డి, కర్రే ఉపేందర్ గౌడ్, కర్రె కరుణాకర్, గుడిపాటి సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు రైతులు తస్మాత్ జాగ్రత్త

## కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదులు పొందాలి





*కారేపల్లి, మే 23,, ప్రభాతవార్త :*

ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ఈ సంవత్సరం సానుకూలంగా ప్రారంభం కావడంతో రైతులు ముందుగానే దుక్కులు దున్ని విత్తనాలు సాగు చేయడానికి సిద్ధమవుతున్న తరుణమిది గ్రామాల్లో నకిలీ విత్తనాల విక్రయించేందుకు దళారులు సిద్ధంగా ఉన్నారు రైతులు జాగ్రత్త వహించాల్సిన సమయం ఆసన్నమైంది రైతులు పరిశోధనస్థానాలు, ప్రభుత్వ అనుమతిగల దుకాణాల్లో ఇత్తనాలు కొని బిల్లులను తీసుకోవాలి, గ్రామాల్లో జీరో కింద ఎలాంటివి కొనవద్దు. విత్తనాల సంచిపైగల తయారీ స్థలం, కంపెనీ, ఫోన్నంబరు, లాట్, బ్యాచ్నంబరు, గడువు, జన్యుస్వచ్ఛత, మొలకశాతం, ధర తదితర పూర్తి వివరాలను పరిశీలించాల్సి ఉంటుంది సంచిపైగల క్యూఆర్కోడ్ను స్కాన్చేస్తే వివరాలు సెల్ఫోన్లలో వెల్లడికావాలి. విత్తనాలను బస్తాపైగానీ, ప్యాకెట్లపై గానీ విత్తన వివరాలు లేబుల్ రూపంలో లేకపోతే నకిలీవని గుర్తించాలి. నకిలీ విత్తనాల ప్యాకెట్లపై లాట్ నంబర్ ఉండదు. నకిలీ విత్తనాలని అనుమానం వస్తే వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది విత్తన నియంత్రణ చట్టం 1983లో సీడ్ యాక్ట్ 1966 ప్రకారం డీలర్లు ప్రభుత్వం జారీ చేసిన లైసెన్సులు కలిగి ఉండాలి. ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన విత్తన కంపెనీల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. విత్తన వివరాలను స్టాక్ రిజిస్టర్లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు దుకాణాల్లో ధరల పట్టికను రైతులకు కనిపించేలా ప్రదర్శించాలి ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం దుకాణదారులు లైసెన్స్లో నమోదు చేసుకున్న ఎరువులను మాత్రమే విక్రయించాలి. డీలరు తమ వద్ద ఉన్న ఎరువులను, వాటి ధరలను బోర్డు పైరాసి రైతులకు కనిపించేలా దుకాణాల్లో ఏర్పరచాలి. రైతులకు రసీదులను ఇవ్వాలి పట్టిక బోర్డుపై చూపిన ఎరువులను అమ్మడానికి నిరాకరించినా, గరిష్ఠ ధరల కంటే అధిక ధరలకు విక్రయించినా చట్టరీత్యా నేరమే. ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలు లేని, కల్తీ ఎరువులను విక్రయించరాదు నిర్దేశించిన కనిష్ఠ పోషకాల శాతాన్ని తెలియజేయకుండా విక్రయించరాదు. నాణ్యత లోపించిన ఎరువులు, చిరిగిన, తేమ వచ్చిన బస్తాలుంటే వాటిపై ఎర్రటి సిరాతో ఇంకు గుర్తు వేయాలి. రైతులు వాటిని కొనరాదు. రైతులు కోరితే డీలరు ప్రతి బస్తాను తూకంవేసి ఇవ్వాలి. రంగు, రూపు, స్వభావంలో తేడా, తేమ ఉండి, గడ్డకట్టిన ఎరువుల్లో నాణ్యత లోపిస్తుంది. ఒక ఎరువు గుళిక ప్రమాణం, ఆకారంలోనూ తేడాలుంటే కల్తీగా గుర్తించాలి. రైతులకు ఏవైనా అనుమానాలు వస్తే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు తెలియపరిస్తే తక్షణమే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకునే అవకాశం ఏర్పడుతుంది.

# నిబద్ధత కలిగిన వారికి పట్టం కట్టండి

*కారేపల్లి, మే 23, ప్రభాతవార్త :*

వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నిబద్ధత కలిగిన వారికే పట్టం కట్టాలని అది కేవలం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలవడంతోనే సాధ్యమవుతుంద ని సింగరేణి మండలం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు తురక నారాయణ అన్నారు. గురువారం సింగరేణి గ్రామంలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మంగా ప్రజల కోసం నిబద్ధతతో పాలన సాగించే నాయకత్వాన్ని ఎంచుకోవాల్సిన బాధ్యత భవిష్యత్తు తరాల వారధిగా ఉన్న యువతపై ఉందన్నారు. అటువంటి యువత నిబద్ధతగల గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి తమ ఓటు వేసి గెలిపించాలన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నిలబడే ఇతర పార్టీలకు చెందిన వ్యక్తులు తమ స్వార్థం కొసం మాత్రమే పోటీ చేస్తున్నారని వారికి పట్టభద్రులు సరైన బుద్ధి చెప్పాలన్నారు. పోటీ చేస్తున్న వ్యక్తులు గతంలో రెండు వ్యతిరేక పార్టీలలో ఉండి మరల తమ స్వార్థం కోసం పార్టీలు మారి నేడు పట్టభద్రుల ఓట్ల కోసం వస్తున్నారన్నారు, గెలిచినా ఓడినా ఒకే పార్టీలో ఉంటూ, నమ్మిన సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ నేడు పట్టభద్రుల సమస్యలను



శాసనమండలిలో వినిపించేందుకు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి సిద్ధమయ్యారని అన్నారు. ఈ నెల 27వ తేదీన జరిగే ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్న కే మొదటి ప్రాధాన్యత

### -ప్రజా సమస్యలపై స్పష్టమైన వైఖరి మల్లన్నది -ఐక్యతతో ముందుకు కొనసాగాలి -పంచాయితీ గట్టు వివాదాలు మానండి-ఎమ్మెల్యే రాందాస్ నాయక్

*కారేపలి, మే 23, ప్రభాతవార్త :*

కార్యకర్తలు నేతలు సమన్వయంతో ఐక్యతతో ముందుకు సాగాలన శాసన మండలిలో ప్రశ్నించే గొంతుకును గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ ఎన్నికల వైరా ఇంచార్జ్ బొర్ర రాజశేఖర్ లు అన్నారు. నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశం గురువారం కారేపల్లి వై ఎస్ ఎన్ గార్డెన్ లో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్టాడుతూ ప్రశ్నించటమేతన బాధ్యతగా భావించి, మనందరి తరపున శాసనమండలిలో ప్రజాస్వామ్య మనుగడకై పోరాడాలంటే కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ కు పిలుపునిచ్చారు. తనను వైరా నియోజకవర్గంలో ఏ విధంగా అత్యధిక మెజర్టీతో గెలిపించారో అదే రకమైన మెజారిటీని మల్లన్నకు ఇవ్వాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ సమన్యాయం చేస్తుందని, ఇచ్చిన హామీలను వరుస క్రమంలో నెరవేర్చుతుందని అన్నారు. గ్రాడ్యుయేట్స్ కు ఏ నాయకుడైతే తమకు న్యాయం జరుగుతుందని అనుకుంటారో, అలాంటి నిరుద్యోగ సమస్యలపై పోరాడి జైలు జీవితాన్ని సైతం అనుభవించిన వ్యక్తి మల్లన్న అని, ఇలాంటి వ్యక్తి శాసన మండలిలో ఉంటే సమాజం అభివృద్ధి వైపు పయనిస్తుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల వైరా ఇంచార్జ బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై స్పష్టంగా పోరాడి ఎదిరించి తన మార్కుని చూపిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని, నిరుద్యోగ సమస్యలపై పోరాడి జైలు జీవితాన్ని సైతం అనుభవించి, తెలంగాణ యువతకు తన వాణి బాణి వినిపించిన వ్యక్తి మల్లన్న అని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల వైరా నియోజకవర్గ ఇన్చార్జి బొర్ర రాజశేఖర్, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సింగరేణి మండలం మహిళా అధ్యక్షురాలు ఛాయాదేవి, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షలు సురేందర్ మనియార్, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు రైతుబంధు మాజీ మండల కన్వీనర్ శ్రీను నాయక్, నాయకులు మల్లెల నాగేశ్వరరావు, న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్ సిపిఐ (యం) నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, అనిప్, మైనార్టీ అధ్యక్షులు తాజుద్దీన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రతాప్, కిసాన్ సెల్ అధ్యక్షులు కడియాల సుధాకర్, షాదీ ఖానా చైర్మన్ షఫీ, యువ నాయకులు హర్షా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

*కారేపలి, మే 23, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో రేపటి నుండి నిర్వహించనున్న అడ్వాన్సుడు ఇంటర్ ప్రథమ ద్వితీయ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం సింహాచలం గురువారం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ మోడల్ కళాశాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలకు మొత్తం 400 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు సింహాచలం తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలలో కారేపల్లి, కామేపల్లి కస్తూరిబా గాంధీ కళాశాల విద్యార్థులు, మైనార్టీ, గాంధీనగర్ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాకాల, కామేపల్లి గవర్నమెంట్ జూనియర్ కళాశాలకు సంబంధించిన విద్యార్థి విద్యార్థులు ఈ సప్లమెంటరీ పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుండి, మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్ట్ ఇయర్, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన అనుమతి ఇస్తామన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే డీలర్ లైసెన్స్ రద్దు

### మండల వ్యవసాయ అధికారి



*కారేపల్లి, మే 23, ప్రభాతవార్త :*

రైతులకు విత్తనాలు విక్రయించే డీలర్లు నిబంధనలను అతిక్రమిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు మండల కేంద్రమైన కారేపల్లి లో గల నాలుగు ఎరువుల దుకాణాలను గురువారం మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి సిబ్బంది ఎస్సై రాజా రామ్ పరిశీలించారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూకాలం చెల్లిన పురుగుమందులు, నాణ్యతలేని విత్తనాలను రైతులకు విక్రయించాలని చెప్పారు. రైతులకు నకిలి విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిల్వ రిజిస్టర్లను ఎపన్పటికప్పుడు అప్డేట్ చేయాలని డీలర్లను అదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది డీలర్లు తదితరులు పాల్గొన్నారు.





## రాము కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందజేసిన కాంగ్రెస్ కమిటీ



*కామేపల్లి, మే 23 (ప్రభాతవార్త):*
కామేపల్లి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కామ రాము కుటుంబాన్ని మండల కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు గురువారం పరామర్శించారు. రాము కుటుంబానికి ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాధ్‌రెడ్డి 50కేజీల బియ్యంను మండల, గ్రామ శాఖ ద్వారా అందజేశారు. రాము కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరచి మనోధైర్యం కల్పించి కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాధ్‌రెడ్డి, కామేపల్లి సొసైటీ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ సర్పంచ్ అజ్మీర్ అర్జున్, మాజీ ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, నాయకులు కొర్ర రాములు, భూక్య సీతారాములు, రమేష్, తంగేళ్ళపల్లి తిరుపతయ్య, మాలోత్ బాపుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చి రొట్ట ఎరువులతో రైతులకు ప్రయోజనాలు



*కామేపల్లి, మే 23 (ప్రభాతవార్త):*
కామేపల్లి సొసైటీ కార్యాలయంలో 60శాతం రాయితీపై జనుము, జీలుగు విత్తనాలను రైతులకు మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి, సొసైటీ సీఈవో గాదె నాగయ్య గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....సొసైటీలో జనుము 60 క్వింటాలు, జీలుగు 250క్వింటాలు అందుబాటులో ఉన్నాయన్నారు. జనుము 40కేజీల బ్యాగు రూ.1,448లు, జీలుగు 30కేజీల బ్యాగు రూ.1.116లు, పచ్చిరొట్ట ఎరువులు విత్తనాలు 60శాతం రాయితీపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

- పచ్చిరొట్ట ఎరువుల వలన ఉపయోగాలు....

విత్తన మోతాదు 12 నుంచి 15కిలోలు ఎకరానికి సరిపోతుంది. 40 నుంచి 45రోజుల దశలో రోటవేటర్ సహాయంతో భూమిలో కలియదున్నాలి. 100 కిలోల సూపర్ కుళ్ళడానికి వేయాలి. సుమారుగా 30 నుంచి 35కిలోల నత్రజని ఎకరానికి అందుతుంది. తుంగ గరిక వంటి కలుపు మొక్కలను అడ్డుకుంటుంది. భూమి కోతను చౌడును నివారిస్తుంది. జింగు మాంగనీస్ మొదలగు సూక్ష్మ పోషకాలను



అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు బి.జగదీశ్వర్, బి.శ్రీ కన్య, కిన్నెర ప్రతిభ, షేక్ మున్ని, జి.ఉష, బి.మహేష్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ లు గాదే నాగయ్య, ముత్తయ్య రైతులు గట్టి గొప్పుల నారాయణరెడ్డి, గుగులోతు శ్రీను, గుగులోతు సందర్‌లాల్, మల్లారెడ్డి, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొండాయిగూడెం సొసైటీలో కూడా పచ్చి రొట్ట పంటల విత్తనాలు సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశారు.

## తల్లాడలో బిజెపి విస్తృత ప్రచారం



*తల్లాడ, మే 23, (ప్రభాతవార్త*
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు చల్లా నాగులు కోరారు. తల్లాడలో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగుల డిమాండ్ల పరిష్కారం బిజెపి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేము అశోక్, విష్ణు, కళ్యాణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ



*కల్లూరు, మే 23, (ప్రభాతవార్త*
ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కల్లూరు నందు జీలుగు విత్తనాలు రాయితీపై జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయ నిర్మల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయనిర్మల మాట్లాడుతూ దయ చేసి రైతులు ఎవ్వరు కూడా పంట అవశేషాలను కాల్చవద్దని తెలిపారు. అలా కాల్చడం వలన భూమిలో మేలు చేసే సూక్ష్మజీవులు నశించిపోతాయని, పర్యావరణానికి హాని జరుగుతుందని తెలిపారు. వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో రాత్రికి రాత్రే వచ్చి విక్రయించే నకిలీ విక్రయదారుల నుండి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదు. కొనుగోలు చేసిన దుకాణం నుండి రశీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రశీదుపై విత్తన కంపెనీ పేరు, విత్తన రకం పేరు, లాట్ సెంటర్, గడువు తేది ఉండేలా చూడాలన్నారు. లూస్‌గా ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్ డబ్బాలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. కానుకలు ఎరగా చూపి రైతులను ఆకట్టుకోదలచిన కంపెనీలను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ యు. నరసింహారావు, ఎంఏఓ ఎం. రూప, సీఈఓ బి. శ్రీనివాసరావు, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## రాజాపేటలో బీజేపీ ఆలేరు ఇన్చార్జి ఎన్నికల ప్రచారం

*రాజాపేట (ప్రభాతవార్త):*
రాజాపేట మండలంలోని బీజేపీ పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో గురువారం ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని ఎమ్మెల్సీ ఎన్నికల గ్రామాల ఇన్చార్జిలతో సమావేశాన్ని రాజాపేట మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఎన్నికల ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పాదురి కరుణ, బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశంలు పాల్గొని బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని వివిధ గ్రామాల ఇంచార్జ్‌లకు దిశ నిర్దేశం చేశారు. ఆ తరువాత రాజాపేటలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లని బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇంచార్జి కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మెండు భగవాన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, మాయకోటి రాజు, బింగి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, పోచంగళ్ళ అశోక్, బూరుగు శేఖర్ రెడ్డి, రాజాం నగేష్, రంగ నరేష్, సాధబోయిన శంకర్, బోనాల కర్ణాకర్, కొల శ్రీను, విద్యాసాగర్, కాశళ్ల నవీన్, రంగ నరేష్, పాండు, కొల్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




### సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



*తల్లాడ, మే 23, (ప్రభాతవార్త*
రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ నాగుల్‌మీరా అన్నారు. మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో గురువారం రైతులను కలిసి తగు సూచనలు చేశారు. షాప్‌లో విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు విత్తనంతో పాటు విత్తన బిల్లు రశీదును చూపించి, ఆ రశీదులో రైతు సంతకంతో పాటు విత్తన దుకాణదారు సంతకం కూడా ఉండాలని తెలిపారు. బిల్లు రశీదును, విత్తన సంచులను పంట కాలం అయిపోయేంత వరకు రైతులు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు జక్కంపూడి రమేష్, ఎనిక అనంతరాములు, పూలబాల వీరభద్రరావు, జే. శ్రీనివాసరావు, వేముల నరసింహారావు పాల్గొన్నారు.

## విత్తనాలను ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీల వద్దే కొనుగోలు చేయండి



*తల్లాడ, మే 23, (ప్రభాతవార్త*
విత్తనాలను ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీల వద్దే కొనుగోలు చేయాలని సత్తుపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు యు. నరసింహారావు అన్నారు. తల్లాడ రైతు వేదిక నందు వ్యవసాయ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల విత్తన, ఎరువుల, పురుగు మందుల డీలర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్ యాక్ట్ ప్రకారంగా నిర్వహించాలని, విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, ఎరువుల అమ్మకాలు తప్పనిసరిగా పోస్ మెషిన్ ద్వారానే నిర్వహించాలని తెలిపారు. తల్లాడ ఎస్సై కొండలరావు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై పిడిసి సెక్షన్ ప్రకారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి యండి. తాజుద్దీన్ మాట్లాడుతూ ప్రతి రోజు సీడ్ స్టాక్ పొజిషన్ రిపోర్టు ఇవ్వాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల అమ్మకాలు జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలపై రివ్యూ సమావేశం

*రాజాపేట (ప్రభాతవార్త):*
అమ్మ ఆదర్శ పాఠశాలలపై రివ్యూ మీటింగ్ ఎంపీడీఓ కూతల నాగవేణి అధ్యక్షతన గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ.. ఈనెల చివరి వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు మీ పాఠశాలకు కేటాయించిన కాంపౌండ్ వారీగా పనులను పూర్తి చేయవలనన్నారు. చైర్మన్‌లకు, హెచ్‌ఎంలకు ఇట్టి విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో కూతల నాగవేణి, ఎంఎన్ఓ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మన ఊరు మన బడి ఏఈ సహదేవ్, ఏపీఎం నరసింహ, హెచ్‌ఎం బూరుగు మహేందర్ రెడ్డి, స్కూల్ చైర్మన్స్ ఎంఐఎస్ కోఆర్డినేటర్, పంచాయతీ కార్యదర్శులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## -మండల ఏవో డి.అరుణకుమారి వెల్లడి



*నేలకొండపల్లి, మే 23 ప్రభాతవార్త:*
నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి వెల్లడించారు. గురువారం బోదులబండ, పైనంపల్లి, నేలకొండపల్లి గ్రామాలలో రైతులకు వివిధ అంశాల పై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఏవో అరుణకుమారి మాట్లాడుతూ గ్రామాలలో ఎవ్వరైనా ఇంటింటికి తిరిగి గుడ్డ సంచులలో కానీ నకిలి లేబుల్‌తో ఉన్న ప్యాకెట్‌లలో కానీ విత్తనాలు అమ్మినట్లయితే ఎట్టి పరిస్థితులలోను అటువంటి వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని ఆమె చెప్పారు. లైసెన్స్ కలిగిన అధికృత డీలర్ వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ఆమె సూచించారు. పంటకాలం పూర్తయ్యే వరకు బిల్లులను జాగ్రత్త ఉంచాలనిఆమె చెప్పారు. గ్రామాలలో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారం తెలియచేయాలన్నారు. అలాగే, వేసవిలో లోతు దుక్కులు చేయడం వలన భూమి లోపల పొరల్లో ఉన్న పురుగులు నశింప చేయవచ్చునని ఆమె చెప్పారు. అధేవిధంగా జనుము, జీలుగలు, పిల్లపెసర వంటి పచ్చిరొట్ట పైర్ల వలన కలిగే ఉపయోగాలను ఆమె రైతులకు వివరించారు. మట్టి పరీక్ష నమూనాలను ఏవిధంగా సేకరించాలి, మట్టి పరీక్ష ఫలితాల విశ్లేషణ గురించి ఆమె చెప్పారు. అంతేకాక, వరి పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా జరిగే అనర్ధాలను ఆమె వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు దర్గభవాని, అవినాష్, ఉదయ్‌కిరణ్, రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# శీల నిర్మాణమే శాంతి సూత్రం

## -బౌద్ధ ఉపాసకులు హెచ్.బసవయ్య వెల్లడి



*నేలకొండపల్లి, మే 23 ప్రభాతవార్త:*
శీల నిర్మాణమే శాంతి సూత్రమని బౌద్ధ ఉపాసకులు బసవయ్య వెల్లడించారు. బుద్ధుని బోధనలు ఆచరిస్తే రుగ్మతలు లేని సమాజం సాకారమౌతుందని ఆయన చెప్పారు. బుద్దని 2568వ జయంతిని పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి లోని బౌద్ధస్తూపం వద్ద నేలకొండపల్లి బుద్ధ సంఘం, బుద్దిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి బుద్ధ సంఘం ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహిస్తున్న జయంతి వేడుకలలో ఉపాసన చేసారు. స్థానికులు, సంఘ సభ్యులతో బుద్ధ వందనం చేయించారు. బుద్ధుని చిత్రపటంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. నేలకొండపల్లిలో బుద్ధుని మహాస్తూపం ఉన్నట్లుగానే అదే స్థాయిలో బుద్ధుని విగ్రహంను నేలకొండపల్లిలో ఏర్పాటు చేయనున్నట్లు సంఘం సభ్యులు ప్రకటించారు. దీంతో నేలకొండపల్లిలో ప్రాచీనకాలంలో బుద్ధుని విగ్రహల తయారీ కేం ద్రం ఉన్నప్పటికి ఒక్క బుద్ధుని విగ్రహం లేకపోవడం అత్యంత శోచనీయమని, నేలకొండపల్లిలో బుద్ధుని విగ్రహం ఏర్పాటుకు సంఘ సభ్యులు సిద్ధమవ్వడం అభినందనీయమని బౌద్ధ ఉపాసకులు బసవయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ సభ్యులు వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి బుద్ధ సంఘం బాధ్యులు గొలుసు ఆంజనేయులు, చేజర్ల వెంకటేశ్వర్లు, తోళ్ళ సాయి, నేలకొండపల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు అత్తులూరి హనుమంతరావు, మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు, స్థానికులు కాసాని నాగేశ్వరరావు, దేవరశెట్టి లక్ష్మణరావు, తెల్లగొర్ల చిన్నలింగస్వామి, కొంగర నారాయణరావు, కొడాలి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ రైస్ అందించకుంటే చర్యలు తప్పవు

## -త్వరితగతిన లక్ష్యం పూర్తి చేయాలి-జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ వెల్లడి





*నేలకొండపల్లి, మే 23 ప్రభాతవార్త:*
సిఎంఆర్ రైస్ అందించకుంటే నిభంధరనల మేరకు చర్యలు చేపడతామని జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ వెల్లడించారు. సిఎంఆర్ రైస్ దిగుమతి లక్ష్యంను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన చెప్పారు. గురువారం రాజేశ్వరపురం గ్రామం లోని అరుణాచల శివ రైస్అండ్ ఫుడ్ ఇండస్ట్రీస్‌ని జిల్లా కలక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేసారు. రైస్‌మిల్లు సామర్ధ్యం ఎంత, రోజుకు ఎంతమేర ధాన్యం పట్టేది, ఎంత ధాన్యం నిల్వలు ఉన్నాయి, ఎంత మంది హమాలీలు పని చేస్తున్నారని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్‌లో సిఎంఆర్ క్రింద 112 ఏసికేల రైస్ ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికి 22 ఏసికేలు మాత్రమే మిల్లు యాజమాన్యం అందించారని అధికారులు జిల్లా కలక్టర్‌కు వివరించారు. జూన్ మాసాంతానికి లక్ష్యం మేర పూర్తిగా సిఎంఆర్ రైస్ అందించిలని, రోజుకు 6ఏసికేలు అందించాలని జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ మిల్లు యాజమాన్యాన్ని ఆధేశించారు. సిఎంఆర్ రైస్ లక్ష్యం పూర్తయ్యే వరకు ప్రయివేట్ మార్కెట్‌కు ఒక్క క్వింటా కూడా రైస్ ఇవ్వవద్దని ఆయన చెప్పారు. సామర్ధ్యం మేర పూర్తిగా మిల్లు నడిపించాలని, సరిపోను హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార ్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, నేలకొండపల్లి మండల తహసీల్దార్ కే.గౌరీశంకర్, గిర్దావరి ఆలస్యం మధుసూదన్ రావు, రైస్ మిల్లు మేనేజింగ్ పార్టనర్ సంతోష్ , పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, దళారీల పట్ల రైతులు తస్మాత్ జాగ్రత్త

*కామేపల్లి, మే 23 ప్రభాతవార్త:*
నకిలీ విత్తనాలు, దళారీల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారాదేవి కోరారు. కామేపల్లి, కొమ్మినేపల్లి,టేకులతండ గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నకిలీ విత్తనాలను కొని రైతులు మోసపోవద్దని తప్పనిసరిగా లైసెన్స్ కల్గిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి తగిన రసీదులు తీసుకోవాల న్నారు. విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని విత్తన ప్యాకెట్ల మీద ఉన్న లేబుల్ వివరాలు, తయారీ తేది, ముగింపు తేదీ, లాట్ నంబర్ వివరాలను చూసి కొనుగోలు చేసుకోవాలని, అడ్వాన్స్ బుకింగ్‌ల పేరుతో గ్రామాల్లో తిరుగుతూ ప్రలోభాలకు గురి చేసే అపరిచిత వ్యక్తుల నుంచి ఎటువంటి విత్తనాలను కొనుగోలు చేయరాదని అన్నారు.మిరప విత్తనాల లో వైరస్ ను తటుకునే రకాలు మూడు సంవత్సరాల పంట కాలం ఉన్న రకాలకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేనందున అవి అమ్మే వారి పట్ల తగిన జాగ్రత్తలను పాటించాలని, బిటి 3 హెర్బిసైట్ టోలరెంట్ పత్తి విత్తనాలను అపరిచిత వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి మోసపోవద్దని, అలాంటివి సాగు చేయడం నేరం అని అవగహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు జి.ఉష, షేక్ మున్నీ, బానోత్ జగదీశ్వర్, బి.మహేష్, కిన్నెర ప్రతిభ, బి.శ్రీ కన్య, రైతులు గట్టి కొప్పుల నారాయణరెడ్డి, నరసింహారావు, భద్రయ్య, మల్లారెడ్డి, గుగులోత్ శ్రీను, గుగులోతు సుందర్ లాల్ పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు



*నేలకొండపల్లి, మే 23 ప్రభాతవార్త:*
బుద్ధ జయంతిని పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి లోని బౌద్ధస్తూపం వద్ద భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుద్దుని 2568వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుద్దుని చిత్రపటం వద్ద పూలు జల్లి ప్రార్ధనలు చేసారు. బుద్దుని చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు, ఉపాసకులు పెద్దపాక వెంకట్, బిఎస్ఐ రాష్ట్ర నాయకులు హెచ్.బసవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంపత్‌కుమార్, సభ్యులు పగిడికత్తుల ఈదయ్య, మట్ట గురుమూర్తి, మాదాసి వెంకన్న, కృష్ణ, కట్టెకోల వెంకటేశ్వర్లు రవి, దామోదర్, వెంకట్, పిసి వీరస్వామి, పగిడికత్తుల నాగేశ్వరరావు, స్వేచ్ఛ ఉమన్ ఆర్గనైజేషన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు విజయాన్ని చేకూర్చండి



*ముదిగొండ, మే 23, ప్రభాతవార్త :*
ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ మండల స్థాయి విస్తృత సమావేశం కమలాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మధిర నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎలక్షన్ కో ఆర్డినేటర్ మహమ్మద్ అజ్గర్, దేవరపల్లి అనంతరెడ్డి, ఆదినారాయణరెడ్డి, బిక్షాల భిక్షం, చెరుకుపల్లి రాంబాబు, ధర్మ నాయక్, జెట్టి వినోద్, తాటికొండ రమేష్, పందిరి అంజయ్య, పిల్లుట్ల రాఘవ, బాబురామ్‌రెడ్డి, ఇలవల పుల్లారెడ్డి, సామినేని వెంకటయ్య, చిలకల రామకృష్ణ, దమ్మలపాటి సరస్వతి, కుక్కల వెంగళరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌లో టాఫర్‌గా యశ్వంతి

*ముదిగొండ, మే 23, ప్రభాతవార్త :*
ఇటీవల జరిగిన ఎన్ఎంఎంఎస్ )నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్) టెస్ట్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడేపల్లి విద్యార్థులు 11మంది ఎంపికైయ్యారని, వారిలో దుశర్ల యశ్వంతి జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించింది.



దుశర్లయశ్వంతి, జూలకంటి పునీత్‌రెడ్డి, తోట ఆనంద తీర్థ, కటికాల లావణ్య, రెడ్డిమల్ల వరుణ్ సందేశ్, భయ్యం చందన, చెన్ను సింధు, పెండ్యాల సాత్విక్, ఎలకల కార్తీక్, బొడ్డు ముఖేష్, ఎస్సీ కేటగిరీలో, రెడ్డిమల్ల హర్షిత బీసీ కేటగిరిలో ఎంపికైయ్యారు. ఈ విద్యా సంవత్స రంలో జిల్లాలో 11మంది ఎంపికైన ఏకైక పాఠశాల మేడేపల్లి అని దానికి కారకులైన ఉపాధ్యాయులను విద్యార్థులను ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ సర్పంచ్లు సామినేని రమేష్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు బండి నాగేశ్వరరావు, పీఈటీ బి కృష్ణయ్య, విద్యార్థులను అభినందించారు.

# ప్రజల గొంతుకగా నిలుస్తాం

## కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి




ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:
ఖమ్మం,నల్గొండ,వరంగల్ బీజేపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఖమ్మంలో వివిధ కార్యక్రమాల్లో గురువారం పాల్గొన్నారు. మొదట శ్రీశ్రీ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తదనంతరం విద్యావేత్తల సదస్సులో ప్రసంగించారు. తదనంతరం సాయంత్రం ఖమ్మంలోని ఓ ప్రైవేట్‌ఫంక్షన్ హాల్లో పట్టభద్రుల ఉద్దేశించి ప్రసంగించారు. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఈ రాష్ట్రానికి పట్టిన శని గ్రహాలని విమర్శించారు. కేంద్రంలో మళ్లీ మూడవసారి వచ్చేది కూడా ఎన్‌డిఏ ప్రభుత్వమేనని రానున్నది మోదీయేనని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఈ దేశ ప్రజలకు ఇక అవసరం లేదని తీర్పు ఇవ్వనున్నారని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే దేశాన్ని దోచుకున్న పార్టీ అని వాళ్ల జైళ్లలో తప్ప ప్రజాజీవితంలో ఉండడానికి పనికిరారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్‌పార్టీ పదేండ్లుగా తెలంగాణలో కుటుంబపాలన,నియంత పాలన సాగించిందని అందుకే ఆసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమై కనీసం పరిపాలన కేంద్రమైన సెక్రెటేరియట్‌కు వచ్చేవారు కాదని విమర్శించారు. శాసన మండలిలో ప్రజల సమస్యలు, ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలపై పోరాడాలంటే బీజేపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపి జాతీయనాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఖమ్మం బీజేపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షుల వాసిరెడ్డి రామనాథం, కిసాన్ మోర్చా రాష్ట్ర



అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ల ఆసోసియేషన్ జాతీయ నాయకులు డాక్టర్ గొంగూర వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారుల తీరు మారదా..?

**- రెండోసారి ఏసీబీకి చిక్కిన 'భరణిబాబు'**
**- అవినీతి అధికారుల తీరుమారదా..?**
**- వరుస దాడులు జరుగుతున్నా పర్వాలేదనుకుంటున్న వైనం**
**- నామ మాత్రపు చర్యలు తీసుకోవడం వల్లనే మార్పు రావట్లేదా..?**
**- ఎన్నిసార్లు దొరికినా పర్వాలేదనుకుంటున్న ప్రబుద్ధుడు...**

కొత్తగూడెం, మే 23 - ప్రభాతవార్త:
"ఎవరైనా సరే ఒకసారి తప్పు చేసి దొరికితే... అందరి ముందు పరువు పోయిందని భావించి మరలా తప్పు చేయాలంటేనే సిగ్గుతో వెనకాడతారు... మరోసారి దొరికితే ఇక మన పరిస్థితి ఏంటని ఆలోచిస్తారు... కానీ మనోడు మాత్రం ఎన్నిసార్లు దొరికినా ఏం పర్వాలేదు... నా జేబు నిండుతుందా లేదా... అక్రమ సంపాదన వస్తుందా లేదా అన్నట్లుగా భావించాడో ఏమో కానీ ఎన్నిసార్లు దొరికినా తనకేమీ కాదనట్లుగా మరీ బరితెగించాడనే చెప్పాలి... ఎందుకంటే మొదటిసారి దొరికినప్పుడు వేరే మండలంలో అయితే... తనకు బదిలీ అయిన తర్వాత మరో మండలంలో తన చేతివాటం ప్రదర్శిస్తే తనను ఎవరు పట్టుకుంటారులే అనుకుంటున్నాడో ఏమో కానీ తన పేరును సార్థకం చేసుకుంటున్నాడనే చెప్పక తప్పడం లేదు. ప్రభుత్వ నౌకరి అంటే డబ్బులు కాసే చెట్టు అనుకుంటున్నాడో ఏమో కానీ తన సంపాదన కంటే అక్రమంగా వచ్చే డబ్బులే ఎక్కువగా ఉన్నాయని చెప్పాలి. అందిన కాడికి దోచుకుంటూ బాగానే వెనకేసుకుందామని అనుకున్నాడో ఏమో కానీ అడ్డంగా దొరికిపోయాడు... అవినీతి నిరోధక శాఖ అధికారులకు చర్ల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న అధికారి అడ్డంగా దొరికిపోయిన సంఘటన గురువారం జిల్లాలో చోటు చేసుకుంది.



**- ఏసీబీకి చిక్కిన డిప్యూటీ తహసీల్దార్...**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల తహసీల్దార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు గురువారం దాడులు చేశారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం రైతు నుంచి డిప్యూటీ తహసీల్దార్ భరణిబాబు రూ.20 వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సదరు అధికారి వేదింపులు తట్టుకోలేక రైతులు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో వారి నేతృత్వంలో పక్కా పథకం ప్రకారం సదరు అధికారికి డబ్బులు ఇస్తున్న సమయంలో వచ్చి పట్టుకున్నారు. దీంతో అసలు భాగోతం బయటపడింది. సదరు అవినీతి తిమింగలం ఏసీబీ వలలో పడింది. డీటీని కార్యాలయంలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

**- రెండోసారి ఏసీబీకి చిక్కిన 'భరణిబాబు'**
ఏసీబీ వలలో చిక్కిన డీటీ భాగోతం బాగానే ఉందండోయ్... మనోడు మంచి చేతివాటం చూపించే వాడే. ఎందుకంటే ఇది ఒకటోసారి కాదు రెండోసారి. గతంలో చింతకాని మండలం ఆర్ఐ పనిచేస్తున్న సమయంలో భరణిబాబు అవినీతికి పాల్పడ్డాడు. బూర్గంపహాడ్‌లో ఏసీబీకి చిక్కాడు. ఒకసారి దొరికితేనే ఎంతో ఇబ్బందిగా ఫీలయ్యే అధికారులు మరోసారి లంచం తీసుకోరు. కానీ ఈ అధికారి మాత్రం మంద లాలు మారినా, హోదాలు మారినా కానీ తన బుద్ధి మాత్రం మానడం లేదు. అందిన కాడికి దోచుకుంటూ రైతులను, ప్రజలను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారి మరలా మూడోసారి కూడా ఇలా లంచం తీసుకుంటూ దొరకకుండా ఉండేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు కోరుతున్నారు.

**- అన్ని శాఖల్లో అవినీతి తిమింగలాలు...?**
దొరికితే దొంగ... దొరక్కపోతే దొర... అన్నట్లుగా అవినీతి అనేది ఇంచుమించు అన్నిశాఖలకు ఎగబాకినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. దొరికిన వారు మాత్రమే దొంగలు అనుకుంటే సరిపోదని, జిల్లాలోని అన్ని శాఖల్లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తే మరింత మంది అధికారులు బయటపడే అవకాశం ఉంటుందని పలువురు చెప్తున్నారు. అసలు ప్రభుత్వ కార్యాలయం మెట్లు ఎక్కాలంటే జేబులో కనీసం వంద రూపాయలు కూడా ఉండకపోతే డోర్ దగ్గర ఉండే అటెండర్ లోనికి అనుమతించడం లేదని, కేవలం ఒకటి రెండు శాఖలు అన్ని అన్ని శాఖలపై ఏసీబీ అధికారులు నిఘా పెడితే మరింత మంది అధికారులు ఏసీబీ వలలో చిక్కుతారని ప్రజలు చెప్తున్నారు.



# ధరణి పెండింగ్ దరఖాస్తులను నెలాఖరులోగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, మే 23, ప్రభాతవార్త:
ధరణి ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ధరణి పెండింగ్ దరఖాస్తులను నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఖమ్మం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల ధరణి పెండింగ్ దరఖాస్తుల సమీక్ష చేశారు. మండలాలకి సంబందించి ధరణి పెండింగ్ దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ స్లాట్‌ల గురించి తహశీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని, ప్రతి దరఖాస్తు పరిష్కార దిశగా చర్యలు చేపట్టిందని ఆయన తెలపారు. ఖమ్మం రూరల్ మండలంలో టిఎం33, మ్యుటేషన్ తదితర అన్ని రకాల దరఖాస్తులను కలుపుకొని ధరణిలో 176 దరఖాస్తులు, 10 రిజిస్ట్రేషన్ స్లాట్‌లు, ఖమ్మం అర్బన్ మండలంలో ధరణికి సంబంధించి 171, రిజిస్ట్రేషన్ స్లాట్‌లు 10 పెండింగ్‌లో ఉన్నట్లు ఆయన అన్నారు. ఖమ్మంరూరల్ మండలంలో పరిష్కారానికి సిద్ధంగా ఉన్న 42, ఖమ్మం అర్బన్ మండలంలో 30పిటిబి దరఖాస్తుల ఫైళ్లను కలెక్టర్ పరిశీలించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అతి ముఖ్యంగా భావించి నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు.

# ఎమ్మెల్యే హరీష్‌రావుకు ఎంపీ వద్దిరాజు ఆత్మీయ స్వాగతం



ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:
ఖమ్మంలోని తన నివాసానికి విచ్చేసిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావుకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆత్మీయ స్వాగతం పలికారు. శాసన మండలికి నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి జరుగుతున్న ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డికి ఘన విజయం చేకూర్చేందుకు గాను హరీష్‌రావు శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలుచోట్ల పర్యటిం చనున్నారు. తన పర్యటనలో భాగంగా హరీష్‌రావు గురువారం రాత్రి ఖమ్మం బుర్హాన్‌పురంలోని ఎంపీ రవిచంద్ర నివాసా నికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్య క్షులు ఎమ్మెల్సీతాత మధుతో కలిసి ఆయ నకు ఆత్మీయ స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు వెంట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ తదితరులు ఉన్నారు.